జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

రంగారెడ్డి | శనివారం 9 మే 2026 | సంపుటి : 16 | సంచిక : 285 | పేజీలు : 8 | వెల : 1/- | RNI NO.APTEL/2010/36516

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పుర్నిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from RANGAREDDY, WARANGAL, KAMMAM, NALAGONDA http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com



WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు 9440231967, 7989694528

# కోడంగల్‌ను దేశానికి దిక్సూచిగా మారుస్తాం





## 2027 డిసెంబర్ నాటికి మొదలుపెట్టిన పనులన్నీ పూర్తి చేస్తాం

## ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి :

**కోడంగల్ మే 8 ప్రజా జ్యోతి న్యూస్ :**

కొడంగల్ బహిరంగసభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ కొడంగలో శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం తెలంగాణతో పాటు కర్ణాటక, మహారాష్ట్రల కు కూడా పేదల తిరుపతి గా పేరుగాంచిందని 2009 లో మొదటి సారి నేను మొదటి సారి కొడంగల్ ఎమ్మెల్యేగా గెలవడానికి ఎంతో మంది కార్యకర్తలు తమ చెమటను రక్తంగా మార్చి పనిచేశారని కొడంగల్ శాసనసభ నియోజకవర్గం అంటే ఒకవైపు గుడి ..మరో వైపు గడి గుడి ,గడి ఏకమై కొడంగల్ ను ఒక నందనవనంగా పాడి పంటలతో విలసిల్లేలా ముందుకు తీసుకెళ్లేందుకు కలసి రావడం శుభ పరిణామమని మాజీ ఎమ్మెల్యే నందారం సూర్యనారాయణ శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయానికి టీటీడీ నుంచి నిధులు తెచ్చి టీటీడీ కళ్యాణ మండపం తో పాటు పలు అభివృద్ధి పనులు చేశారని ఆగమ శాస్త్ర సలహాదారులు సుందరవరదాచార్యులు పెట్టిన ముహూర్తం ప్రకారమే శంకుస్థాపన చేయడం జరిగిందని వారు ఈ సమయంలో లేకపోవడం దురదృష్టకరమని సుందరవరదా చార్యుల వారీని ఈ ప్రాంత ప్రజలు శాశ్వతంగా గుర్తు పెట్టుకునేలా పేరు ఒక విడిదికి పెట్టమని సూచిస్తున్ననని తిరుపతిలో ఏ సాంప్రదాయం ప్రకారం పూజలు చేస్తారో అవే పూజలు కొడంగల్ దేవాలయంలో చేస్తుండడం గమనార్హమని ఇది గొప్ప దైవ కార్యక్రమం అని కొడంగల్ పేరు ప్రతిష్టలను దేశ స్థాయిలో నిలబెట్టడానికి ఇది ఉపయోగపడుతుందని తెలిపారు మాజీ శానససభ్యులు గుర్నాథరెడ్డి ఎన్నో సార్లు గెలిచినా మంత్రి కాలేకపోయారని కొడంగల్ అభివృద్ధి కోసం ఎన్నో విజ్ఞప్తులు చేసినా ఆనాడు ప్రయోజనం లేకపోయిందని 2018 లో కొడంగల్ లో నేను ఓడిపోయిన తర్వాత మల్కాజ్ గిరి ఎంపీగా నిలబడినప్పుడు ఇక్కడి నుంచి అనేక మంది కార్యకర్తలు వచ్చి కష్టపడి గెలిపించారన్నారు ప్రజల ఆశీర్వాధం తో తెలంగాణ ముఖ్యమంత్రిగా నిలబడ్డానని అందరి సహకారంతో రాష్ట్రాన్ని అభివృద్ధిలో ముందుకు తీసుకెళు _న్నామని రోజూ కు 18 గంటలు కష్టపడి

- మిగతా 2లో



# వైభవంగా కంఠమహేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ఠ

## పాల్గొన్న ఎంపీ ఈటెల, ఎమ్మెల్యే మల్లారెడ్డి



**శామీర్ పేట్, మే 08,(ప్రజాజ్యోతి)**



మూడుచింతలపల్లి మున్సిపాలిటీలోని జగన్ గూడ గౌడ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం శ్రీ కంఠమహేశ్వర స్వామి,సురమాంబ దేవి, వనం ఎల్లమ్మ, వనం మైసమ్మ ల విగ్రహ ప్రతిష్ఠ వేడుకలు అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. భక్తుల కోలాహలం, వేద బ్రహ్మణుల మంత్రోశ్చరణల మధ్య ఎంతో భక్తిశ్రద్ధలతో విగ్రహాలను ప్రతిష్టించారు. ఈ వేడుకలను తిలకించేందుకు భక్తులు భారీగా తరలిరావడంతో ఆ ప్రాంతమంతా ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. ఈ విగ్రహ ప్రతిష్ట మహోత్సవానికి ఎంపీ ఈటెల రాజేందర్, ఎమ్మెల్యే మల్లారెడ్డి, మూడు చింతలపల్లి మండలం మాజీ ఎంపీపీ హారిక మురళి గౌడ్, ఉమ్మడి శామీర్ పేట మాజీ ఎంపీపీ చంద్రశేఖర్ యాదవ్, వివిధ పార్టీల నాయకులు మద్దుల శ్రీనివాస్ రెడ్డి, మధుకర్ రెడ్డి, బుద్ధి శ్రీనివాస్, శ్రీకాంత్ రెడ్డి, భాస్కర్ యాదవ్, కౌన్సిలర్లు విష్ణువర్ధన్ రెడ్డి, జంగారెడ్డి విచ్చేసి స్వామి వాళ్ళని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# శంషాబాద్ తహసిల్దార్ కార్యాలయంలో ఏసీబీ తనిఖీలు

**8 గంటలుగా తహసిల్దార్ కార్యాలయంలో తనిఖీలు చేస్తున్న ఏసీబీ అధికారులు**

**ఫిర్యాదుల ఆధారంగానే తనిఖీలు నిర్వహిస్తున్నాం**

**కొన్ని ఆధారాలు సేకరించాం, ఇంకా విచారణ కొనసాగుతుంది**

**---రంగారెడ్డి జిల్లా ఏసీబీ డిఎస్పి ఆనంద్ కుమార్**

**రాజేంద్రనగర్, మే 08 (ప్రజా జ్యోతి)**






ఫిర్యాదుల ఆధారంగానే తనిఖీలు నిర్వహిస్తున్నాం అని రంగారెడ్డి జిల్లా ఏసీబీ డీఎస్పీ ఆనంద్ కుమార్ తెలిపారు. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండల తహసీల్దార్ కార్యాలయంలో శుక్రవారం ఏసీబీ అధికారులు తనిఖీలు నిర్వహిస్తున్నారు. దాదాపుగా 8 గంటలుగా విస్తృతంగా తహసిల్దార్ కార్యాలయంలో సోదాలు నిర్వహిస్తున్న అధికారులు పలు పత్రాలను క్షుణ్ణంగా పరిశీలిస్తు ఆధారాలు సేకరిస్తున్నారు. ఏసీబీ అధికారుల బృందం తహసీల్దార్ రవీందర్ దత్ కు సంబంధించిన కారులో అణువణువు క్షుణ్ణంగా తనిఖీలు చేశారు. ఏమైనా డబ్బులు దొరుకుతాయేమోనని చెక్ చేశారు. ఈ సందర్భంగా ఏసీబీ డీఎస్పీ ఆనంద్ కుమార్ మాట్లాడుతూ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు శంషాబాద్ తహసిల్దార్ కార్యాలయంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించడం జరిగిందన్నారు. తమ కార్యాలయానికి కొన్ని ఫిర్యాదులు, ఆరోపణలు వచ్చాయని దానిలో భాగంగానే కార్యాలయంలో తనిఖీలు నిర్వహిస్తున్నమన్నారు. ఇంకా తనిఖీలు కొనసాగుతున్నాయని తనిఖీలు పూర్తయితే కానీ ఏ విషయం చెప్పలేమన్నారు. ఇప్పటివరకు రెండు ఆరోపణలకు సంబంధించిన ఆధారాలు సేకరించడం జరిగిందని, మరో మూడు ఆరోపణలపై కూడా క్లారిటీ రావాల్సి ఉందని అన్నారు. ఇంకా విచారణ కొనసాగుతుందని పూర్తి వివరాలు విచారణ అనంతరం మీడియాకు తెలియజేస్తామని తెలిపారు.

# మీ ప్రాంతాల్లో మైనింగ్ జరుగుతోందా ?

**క్రషర్లతో పాటు ఆర్ ఎంసీ ప్లాంట్లు నడుస్తున్నాయా..?**

**హైడ్రా నెంబర్ 9000113667కు సమాచారమివ్వాలి**

**హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్**

**రాజేంద్రనగర్, మే 08 (ప్రజా జ్యోతి)**

మీ ప్రాంతాల్లో మైనింగ్ జరుగుతోందా..? కొండలను పిండి చేస్తున్న క్రషర్లు పని చేస్తున్నాయా..? ఆర్ ఎం సీ(రెడీ మిక్స్ కాంక్రీట్) ప్లాట్లు దుమ్ము రేపుతున్నాయా..? పర్యావరణానికి ఇవన్నీ తూట్లు పొడుస్తున్నాయా..? అయితే ఆ సమాచారం హైడ్రా 9000113667కు అందజేయాలని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ శుక్రవారం ఒక ప్రకటనలో నగర ప్రజలను కోరారు. ఔటర్ రింగ్ రోడ్డుకు లోపల, బయట 1 కిలోమీటరు పరిధి లో ఆర్ఎంసి, క్రషర్లు పని చేస్తున్నా వెంటనే సమాచారం ఇవ్వాలని కోరారు. కరెంటు లొకేషన్‌తో పాటు.. అక్కడి ఫొటోలు వాట్సాప్‌లో షేర్ చేసి సమాచారం ఇస్తే.. వాటి అనుమతులను పరిశీలించి చర్యలు తీసుకుంటామన్నారు.



## మొమిన్ పేట మండలంలోని చంద్రాయన్ పల్లి గ్రామంలో 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక




**మోమిన్ పెట్ మే 8 (ప్రజా జ్యోతి ):** కార్యక్రమంలో భాగంగా పశు వైద్య పశుసంవర్ధక శాఖ మరియు పశు గణాభివృద్ధి సంస్థ వారి ఉచిత పశు వైద్య చికిత్స శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాడి పశువులకు గర్భకోశ పరీక్షలు లేగ దూడలకు నట్టల నివారణ మందులు ఇవ్వడం జరుగింది. కృత్రిమ గర్భధారణ ద్వారా జన్మించిన ఉత్తమ మేలు రకం జాతి దూడల ప్రదర్శన చేయడం జరిగింది.పశువులకు జీవాలకు మందులు ఇచ్చి మేలు రకమైన పశుగ్రాసాలను ప్రదర్శించి వాటి ఉపయోగాలు తెలుపుతూ ప్రభుత్వం అందిస్తున్న 75% సబ్సిడీ పశుగ్రాస విత్తనాలను గురించి తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కొసిగి శివ కూమార్ మండల పశు వైద్యాధికారి డాక్టర్ గీత గారు మరియు రైతులు పశు వైద్య సిబ్బంది పాల్గొన్నారు..

## ఈ నెల 11 నుంచి విద్య వారోత్సవాలు

-ప్రజా పాలన ప్రగతి ప్రణాళికను సక్సెస్ చేద్దాం
-మండల విద్యాధికారిణి ఇందు ప్రియా



**తాండూరు మే 8 ప్రజా జ్యోతి :-** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఈ నెల11 నుండి 17 వరకు విద్యా వారోత్సవాలు నిర్వహించనున్నట్లు మండల విద్యాధికారి హిందూ ప్రియ విలేకరులతో చెప్పారు . ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈనెల 11 నుండి 17 వరకు స్థానిక పాఠశాలలో ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు, తల్లిదండ్రులు, విద్యార్థుల భాగస్వామ్యంతో విద్య వారోత్సవాల కార్యక్రమాన్ని నిర్వహించాలన్నారు.మొదటి రోజున నూతనంగా నిర్మించిన పాఠశాల భవనాలు, అదనపు తరగతి గదులు, ల్యాబ్‌లు, టాయిలెట్ల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు. సమ్మర్ క్యాంపుల ప్రారంభ కార్యక్రమం ఉంటుందన్నారు. ఇట్టి సమ్మర్ క్యాంప్ లు పీఎం శ్రీ, కేజీబీవీ పాఠశాలల్లో మే 11నుండి 25 మే 2026 వరకు ఇందులో భాగంగా కోడింగ్, యోగా, క్రీడలు, కళలు, వ్యక్తిత్వ వికాసం వంటి శిక్షణలు ఇవ్వాలన్నారు.అదేవిదంగా పదవ తరగతి ఫలితాలు,సప్లిమెంటరీ పరీక్షలకు విద్యార్థులను సిద్ధం చేయడానికి ప్రత్యేక శిక్షణా శిబిరాలు నిర్వహించడం చేయాలన్నారు.మూడవ రోజున సర్పంచులు, ప్రజాప్రతినిధులతో విద్యాభివృద్ధిపై వర్క్‌షాప్‌లు,నాలుగవ రోజున జయశంకర్ బడి బాట పీటీమ్ కార్యక్రమాలు చేపట్టగా లైబ్రరీస్ నిర్వహణ,కళావిభవం" ఆర్ట్, క్రాఫ్ట్, కల్చరల్ డే లో కోలాటం, ఒగ్గు కథ,లంబాడి నృత్యం, పెరిని శివతాండవం వంటి సాంప్రదాయ కళారూపాల ప్రదర్శనలు, చివరి రోజున విద్య విజయోత్సవం ఎస్ఎస్సి,ఇంటర్ స్పోర్ట్స్ టాపర్స్‌కు నగదు బహుమతులు, సన్మాన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. శిథిలావస్థలో ఉన్న తరగతి గదులు వెంటనే గుర్తించి మూసివేసి, భద్రతా నిబంధనల ప్రకారం తొలగించాలనే ఆదేశాలు ఉన్నాయన్నారు. ఇట్టి విద్యా వారోత్సవాలను విజయవంతం చేసేందుకు అందరి సహకారం తీసుకోవాలని అన్నారు.

## వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన తాండూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ పట్లోళ్ల నర్సిములు




**యాలాల్ (మే08) ప్రజా జ్యోతి:**రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని తాండూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ పట్లోళ్ల నర్సిములు లక్ష్మినారాయణపూర్, పేర్కంపల్లి,తిమ్మాయిపల్లి గ్రామంలో డిసిఎంఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చేర్మెన్ పట్లోళ్ల బొట్టు నర్సింలు యాలాల సహకార సంఘం చైర్మన్ సురేందర్ రెడ్డి మాట్లాడుతూ,రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే తమ ధాన్యాన్ని విక్రయించాలని సూచించారు.మధ్యవర్తుల ద్వారా అమ్మకం చేస్తే నష్టపోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు.ప్రభుత్వం రైతులకు అనుకూలంగా మద్దతు ధరలను అందిస్తున్నదని తెలిపారు. దొడ్డు రకం వరికి క్వింటాల్‌కు రూ.2,389/-సన్నాల రకానికి రూ.500/- బోనస్‌తో కలిపి సరైన ధర లభిస్తుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు నర్సిరెడ్డి,యాలాల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మహిపాల్ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు అగ్గనూర్ వీరేశం లక్ష్మీనారాయణపూర్ సర్పంచ్ గుర్రాల నాగమణి,పేర్కంపల్లి సర్పంచ్ నర్సిములు,చెన్నారం నవీన పవన్ రెడ్డి మార్కెట్ కమిటీ డైరెక్టర్లు,తిమ్మాయిపల్లి రాజు, ఖాసిం,సీనియర్ నాయకులు హన్మంత్ ముదిరాజ్,అమృతప్ప ముదిరాజ్,కలాల్ చంద్రశేఖర్ గౌడ్,వివిధ గ్రామల స్థానిక ప్రజాప్రతినిధులు,రైతులు, అధికారులు పాల్గొన్నారు.

# ఈ ఆదివారమే చివరి అవకాశం...
# స్వీయ గణనలో వెంటనే పాల్గొనండి!

- జనాభా లెక్కలు--2027 స్వీయ గణన గడువు ముగియనుండగా ప్రజలకు మోమిన్‌పేట్ తహశీల్దార్ రవీందర్ అత్యవసర పిలుపు

**మోమిన్‌పేట్: మే 8( ప్రజా జ్యోతి) :** జనాభా లెక్కలు--2027లో భాగంగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్వీయ గణన (ావశ్రీట జుఅబఎవతీఫ్‌అశీఅ) ప్రక్రియ ఈ నెల ఆదివారం ముగియనున్న నేపథ్యంలో, ప్రతి కుటుంబం తప్పనిసరిగా ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని మోమిన్‌పేట్ తహశీల్దార్ రవీందర్ ప్రజలకు పిలుపునిచ్చారు. ఇప్పటివరకు నమోదు చేసుకోని వారు ఆలస్యం చేయకుండా వెంటనే స్వీయ గణన పూర్తి చేయాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ రవీందర్ మాట్లాడుతూ, "ఆధునిక సాంకేతికతతో ప్రభుత్వం ప్రజలకే స్వయంగా తమ కుటుంబ వివరాలు నమోదు చేసుకునే అవకాశం కల్పించింది. దీని ద్వారా సమయం ఆదా కావడంతో పాటు, గణన ప్రక్రియ పారదర్శకంగా మరియు వేగవంతంగా పూర్తవుతుంది. ప్రతి కుటుంబం బాధ్యతగా పాల్గొనాలి" అని తెలిపారు.

స్వీయ గణన కోసం ప్రభుత్వం ప్రత్యేక వెబ్‌సైట్‌ను అందుబాటులోకి తీసుకువచ్చిందని, కుటుంబ పెద్ద మొబైల్ నంబర్‌తో ఓటీపీ ద్వారా లాగిన్ అయి జిల్లా, గ్రామం లేదా పట్టణం, పిన్ కోడ్, ఇంటి లొకేషన్ తదితర వివరాలను నమోదు చేయాలని సూచించారు. అనంతరం గృహానికి సంబంధించిన



ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చి వివరాలను సమర్పించిన తర్వాత ప్రత్యేకంగా '»SE ID' జారీ అవుతుందని వివరించారు.

మే 11 తర్వాత ఇంటికి వచ్చే జనాభా గణన అధికారికి ఈ SE ID" చూపిస్తే నమోదు ప్రక్రియ సులభంగా పూర్తవుతుందని తెలిపారు. ప్రజల భాగస్వామ్యంతోనే జనాభా గణన విజయవంతమవుతుందని, ప్రతి కుటుంబం ఈ ప్రక్రియలో చురుకుగా పాల్గొనాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

"మన సమాచారం -- మన చేతుల్లోనే" అనే లక్ష్యంతో ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, గడువు ముగియకముందే స్వీయ గణన పూర్తి చేయాలని తహశీల్దార్ రవీందర్ కోరారు.

# పరిగి లోని దేవాలయాల అభివృద్ధికి సీఎం కృషి చేయాలి..

### అన్యాక్రాంత భూములను పరిరక్షించాలి: ముకుంద నాగేశ్వర్

**పరిగి, మే 08 (ప్రజాజ్యోతి):** రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి తన సొంత నియోజకవర్గం కొడంగల్ లోని దేవాలయాల అభివృద్ధికి నిధులు కేటాయించడం శుభ పరిణామమని, అదే తరహాలో పరిగి నియోజకవర్గంలోని పురాతన దేవాలయాల అభివృద్ధి పట్ల కూడా ప్రత్యేక దృష్టి సారించాలని ముకుంద నాగేశ్వర్ కోరారు. శుక్రవారం విడుదల చేసిన పత్రికా ప్రకటనలో ఆయన ఈ మేరకు విజ్ఞప్తి చేశారు. పరిగి పట్టణంలోని పురాతన శ్రీ వేణుగోపాల స్వామి ఆలయం, దోమ మండలం దొంగ ఎంకేపల్లి గ్రామంలోని శ్రీ సంజీవ స్వామి ఆలయం, పూడూరు మండలంలోని వీరభద్ర స్వామి ఆలయం, దామగుండం రామలింగేశ్వర స్వామి ఆలయం, పాంబండ రామలింగేశ్వర స్వామి ఆలయం, రాకంచెర్ల దేవాలయాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయించాలని ఆయన కోరారు. పరిగి పట్టణంలోని శ్రీ వేణుగోపాల స్వామి ఆలయం ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలోనే అతి పురాతన కృష్ణస్వామి దేవాలయమని, ఆ ఆలయం పేరుతోనే "కిష్టమ్మ గుళ్ల తండా" గ్రామం వెలసిందని పేర్కొన్నారు. దశాబ్దాలుగా నిర్లక్ష్యానికి గురై ఆలయం శిథిలావస్థకు చేరుకుందని, ఆలయానికి సంబంధించిన భూములను రక్షిస్తూ రూ.10 కోట్ల నిధులతో అభివృద్ధి పనులు చేపట్టాలని



విజ్ఞప్తి చేశారు. అలాగే దొంగ ఎంకేపల్లి గ్రామంలోని శ్రీ సంజీవ స్వామి ఆలయ భూములు కూడా అన్యాక్రాంతమయ్యాయని ఆరోపించారు. ప్రైవేటు వ్యక్తుల ఆధీనంలోకి వెళ్లిన దేవాలయ భూముల వివరాలను సేకరించి, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ఆలయ అభివృద్ధికి కూడా రూ.10 కోట్ల నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. జిల్లాలోని దేవాలయాల భూములు అన్యాక్రాంతం కాకుండా రక్షణ చర్యలు చేపట్టి, చారిత్రక దేవాలయాల పరిరక్షణకు ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళిక రూపొందించాలని ముకుంద నాగేశ్వర్ డిమాండ్ చేశారు.

## నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ అభివృద్ధి పనులు పూర్తి చేయాలి

---రాజేంద్రనగర్ జోనల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి
రాజేంద్రనగర్ సర్కిల్ పిరంచెరువుల్లో పర్యటించిన జోనల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి




**రాజేంద్రనగర్, మే 08 (ప్రజా జ్యోతి):** నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ అభివృద్ధి పనులు పూర్తి చేయాలని రాజేంద్రనగర్ జోనల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం రాజేంద్రనగర్ జిహెచ్ఎంసి సర్కిల్ పరిధిలోని పిరంచెరువు ప్రాంతంలో దెబ్బతిన్న రోడ్లను,99 రోజుల ప్రణాళికలో భాగంగా జరుగుతున్న అభివృద్ధి పనులను రాజేంద్రనగర్ జోనల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి పరిశీలించారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ 99 రోజుల ప్రణాళికలో భాగంగా జరుగుతున్న అభివృద్ధి పనులలో వేగవంతం చేయాలన్నారు. నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ పనులను త్వరగా పూర్తి చేయాలని సూచించారు. కాలనీరు అవసరమైన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సిస్టం, రోడ్ల సదుపాయాలకు సంబంధించిన అంచనాలు సిద్ధం చేసి పంపాలన్నారు. ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.
ఈ కార్యక్రమంలో రామచంద్ర నగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ సురేందర్ రెడ్డి, ఎస్ఈ నరేందర్ గౌడ్,డీఈఈ యాదయ్య, యూబీడీ మేనేజర్ వెంకటేష్, డిఈ అభిషేక్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇల్లు గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న దోమ మండల కాంగ్రెస్ నాయకులు




**దోమ మే 08 ( ప్రజా జ్యోతి ) :** మండల పరిధిలోని మోత్కూర్ గ్రామంలో మూలింటి (చాకలి) శ్రీనివాస్ నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇల్లు గృహ ప్రవేశ కార్యక్రమం లో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొని శ్రీనివాస్ కు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులను గ్రామ పెద్దలను శాలువాతో సన్మానం చేశారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ తనకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసిన గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులకు, ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి కి,కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ కొత్తపేట ఆనంద్ కుమార్,వికారాబాద్ జిల్లా ఉద్యోగ సంఘాల అధ్యక్షులు కె రామకృష్ణ ధనేశ్వర్,దోమ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శాంతు కుమార్,మాజీ పిఏసిఎస్ చైర్మన్ యాదవ రెడ్డి మరియు మోత్కూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మురళీధర్ రెడ్డి,గోపాల్, రాఘవేందర్ రెడ్డి,షబ్బీర్,చంద్రకాంత్,బ్యాగరి శ్రీనివాస్ మరియు మాజీ సర్పంచ్ ఎర్ర సారంగి,రిటైర్డ్ ఆర్టీసీ ఎంప్లాయ్ మల్లయ్య,యువజన కాంగ్రెస్ నాయకుడు విద్యాసాగర్ మరియు జీడి లింగయ్య గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# గోవిందరావుపేట్ గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం

- హైదరాబాద్‌లో వివాహ వేడుకల్లో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు
- యాలాల కాంగ్రెస్ నాయకులు పేరి రాజేందర్ రెడ్డి



**యాలాల (మే 08) ప్రజా జ్యోతి:** మండల కేంద్రంలోని గోవిందరావుపేట్ గ్రామంలో సంకారం లాలు నూతన ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ పూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో యాలాల మండల్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు పేరి రాజేందర్ రెడ్డి సతీమణి సరిత రెడ్డి పాల్గొని కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ సిహెచ్ శివయ్య,గ్రామ కమిటీ అధ్యక్షులు రాపోల్ నాగయ్య,గడ్డం రాములు గౌడ్,మ్యాదరి వేణు, బాలు,ఎల్లమ్మ,గోవిందమ్మ తదితరులు పాల్గొన్నారు.తమ సొంతింటి కల నెరవేరడంతో కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల ఆనందం వ్యక్తం చేసిన లాలు కుటుంబ సభ్యులు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు పేరి రాజేందర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.అదే రోజు హైదరాబాద్ ఉప్పుగూడలోని ధన్‌రాజ్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన వివాహ వేడుకలకు యాలాల మండల కేంద్రంలోని గోవింద్రాపేట్ గ్రామానికి చెందిన దోన్ రావ్ కుమార్తె పెండ్లికి యాలాల మండల్ కాంగ్రెస్ నాయకులు పేరి రాజేందర్ రెడ్డి హాజరై వధూవరులను ఆశీర్వదించారు.ఈ



కార్యక్రమంలో 12వ వార్డ్ సభ్యులు బోయిని ఉమేష్, మౌలానా,వెంకటేష్, బాలకిషన్,సంతూ, మైబు,రజాక్ తదితరులు పాల్గొన్నారు.

## కమ్మ కార్పొరేషన్ చైర్మన్‌గా బండి రమేష్‌కు ఘన సన్మానం

**బోయిన్ పల్లి,మే 8.(ప్రజా జ్యోతి):** తెలంగాణ రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ చైర్మన్‌గా నియమితులైన బండి రమేష్ అన్నకు పలువురు నాయకులు ఘనంగా అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో టీపీసీసీ కార్యదర్శి దండుగుల యాదగిరి, డివిజన్ అధ్యక్షుడు మల్లికార్జున్ యాదవ్, షాహెన్‌షా, కనకరాజ్, ఘౌస్, అక్రమ్, షబ్బీర్ తదితరులు పాల్గొని బండి రమేష్‌కు పూలమాలలు వేసి శుభాకాంక్షలు తెలియజేశారు.నాయకులు మాట్లాడుతూ బండి రమేష్‌కు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ కమ్మ సమాజ అభివృద్ధికి కృషి చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఆయన నాయకత్వంలో తెలంగాణ కమ్మ కార్పొరేషన్ మరింత బలోపేతం అవుతుందని పేర్కొన్నారు.



# మానవత్వం చాటిన సర్పంచ్ కుటుంబం...

## బాధిత కుటుంబానికి రూ.5 వేల ఆర్థిక సహాయం

మానెమ్మ మృతిపై చింత వ్యక్తం చేసిన నవపేట్ మండల్ మేనేపల్లి కాలనీ గ్రామ ప్రజాప్రతినిధులు

**నవపేట్. మే 8 (ప్రజా జ్యోతి ):**మేనేపల్లి కాలనీ గ్రామానికి చెందిన కొత్త మానెమ్మ అకాల మరణం గ్రామంలో విషాదాన్ని నింపింది. ఈ నేపథ్యంలో గ్రామ సర్పంచ్ తలారి వెంకటమ్మ తనయుడు రమేష్ మానవత్వాన్ని చాటుతూ బాధిత కుటుంబానికి రూ.5,000 ఆర్థిక సహాయం అందజేశారు. గ్రామ పెద్దలు, వార్డు సభ్యులు, యువజన సంఘాల నాయకుల సమక్షంలో ఈ సహాయాన్ని కుటుంబ సభ్యులకు అందించడం జరిగింది. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ, కుటుంబ పెద్దను కోల్పోయిన వారి బాధ వర్ణనాతీతమని, ఇలాంటి కష్ట సమయంలో గ్రామం మొత్తం వారి కుటుంబానికి అండగా ఉంటుందని తెలిపారు. గ్రామ ప్రజాప్రతినిధులు, యువజన నాయకులు కలిసి బాధిత కుటుంబానికి ధైర్యం చెప్పి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు ఎర్రవల్లి సాయన్న, కావలి శేఖర్, ఊరడి బిచ్చయ్య, నంగి యాదయ్య, గొల్ల బాలయ్యతో పాటు గ్రామ పెద్దలు, యువజన సంఘాల నాయకులు పాల్గొన్నారు. గ్రామస్తులు సర్పంచ్ కుటుంబం చేసిన సహాయానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ అభినందనలు వ్యక్తం చేశారు.

గ్రామంలో ఎవరికి ఏ కష్టం వచ్చినా ముందుండి సహాయం చేసే సర్పంచ్ కుటుంబం సేవాభావం అభినందనీయమని గ్రామ ప్రజలు కొనియాడారు.



# టౌన్ ప్లానింగ్ పనులపై కమిషనర్ సమీక్ష సమావేశం

– దరఖాస్తుల త్వరితగతిన పరిష్కారం పటిష్టమైన క్షేత్రస్థాయి నిఘాపై ఆదేశాలు

**శేరిలింగంపల్లి, మే 08 (ప్రజాజ్యోతి):** సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ కార్యాలయంలో టౌన్ ప్లానింగ్ విభాగం పనులపై కమిషనర్ సమగ్ర సమీక్షా సమావేశం నిర్వహించారు. అన్ని జోన్లలో పనుల గడువు, పారదర్శకత, క్షేత్రస్థాయి అమలును మెరుగుపరచడంపై ఈ సమావేశంలో ప్రధానంగా చర్చించారు.ఈ సమావేశంలో సిటీ చీఫ్ ప్లానర్, మూడు జోన్లకు చెందిన సిటీ ప్లానర్లు,జోనల్ బృందాలు, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. సమావేశంలో దరఖాస్తుల స్థితిగతులు, ఆక్రమణల తొలగింపు, పెండింగ్ అంశాలను నిశితంగా సమీక్షించారు.సమీక్షించిన ప్రధాన అంశాలు..

**1. దరఖాస్తుల పరిష్కారం...**

భవన నిర్మాణ అనుమతులు, ఆక్యుపెన్సీ సర్టిఫికేట్లు, టీడీఆర్ ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిష్కార ప్రక్రియను కమిషనర్ క్షుణ్ణంగా పరిశీలించారు.2. కోర్టు కేసులు చట్టపరమైన చర్యలు..పెండింగ్‌లో ఉన్న కోర్టు కేసులు,గురించి చర్చిస్తూ, కౌంటర్ అఫిడవిట్లను సకాలంలో దాఖలు చేయాలని,నిరంతరం ఫాలో-అప్ చేయాలని సిసిపి, సిపి అధికారులను ఆదేశించారు.3. ఆక్రమణల తొలగింపు మరియు గ్రీవెన్స్... రోడ్ల మార్జిన్లు, ప్రభుత్వ భూముల్లో ఉన్న ఆక్రమణల తొలగింపు పనులను సమీక్షించారు. ప్రజల నుండి వచ్చే ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని సూచించారు.4. భూసేకరణ మరియు రోడ్డు విస్తరణ..ప్రాధాన్యత కలిగిన ప్రాంతాల్లో భూసేకరణ పనులకు ఉన్న అడ్డంకులను తొలగించి, రోడ్డు విస్తరణ పనుల్లో వేగం పెంచాలని స్పష్టం చేశారు.5. శిథిలావస్థకు చేరిన భవనాలు...ప్రజల భద్రత దృష్ట్యా శిథిలావస్థకు చేరిన,ప్రమాదకరమైన భవనాలపై తీసుకున్న క్షేత్రస్థాయి చర్యలను పర్యవేక్షించారు.కమిషనర్ ఆదేశాలు...

అధికారులందరికీ కమిషనర్ ఈ క్రింది ఆదేశాలను జారీ చేశారు.పెండింగ్‌లో ఉన్న అన్ని దరఖాస్తులను నిర్ణీత గడువులోగా, సేవా ప్రమాణాలకు అనుగుణంగా పరిష్కరించాలి.






నిర్ణయాలు వేగంగా తీసుకోవడానికి టౌన్ ప్లానింగ్, ఇంజనీరింగ్,లీగల్ విభాగాల మధ్య సమన్వయాన్ని పటిష్టం చేయాలి.ఆక్రమణల తొలగింపు డ్రైవ్‌లను ముమ్మరం చేయాలి మరియు క్షేత్రస్థాయిలో కఠినంగా వ్యవహరించాలి .పారదర్శకమైన,పౌర-స్నేహపూర్వక సేవలను అందించడంపై దృష్టి పెట్టాలి.అమలుపై ప్రత్యేక దృష్టి..

అనుమతుల్లో జాప్యం,నిబంధనల అమలులో నిర్లక్ష్యం పౌర సేవలు,మౌలిక సదుపాయాల అభివృద్ధిపై నేరుగా ప్రభావం చూపుతుందని కమిషనర్ హెచ్చరించారు.ప్రతి పని నిర్ణీత కాలవ్యవధిలో పూర్తి కావాలని, క్షేత్రస్థాయిలో ఫలితాలు స్పష్టంగా కనిపించాలని అధికారులను ఆదేశించారు.

# ట్రాఫిక్ రహిత సమాజం కోసం రాజీ లేని కృషి చేస్తాం: పిఏసి చైర్మన్ గాంధీ

**శేరిలింగంపల్లి,మే 08 (ప్రజాజ్యోతి):** ఉషముళ్ళపూడి కమాన్ నుండి గాజులరామరం వరకు వయా ఎల్లమ్మబండ ప్రధాన రహదారి 100 ఫీట్ రోడ్డు విస్తరణ పనులలో వేగం పెంచాలి పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ.ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఉషముళ్ళపూడి కమాన్ నుండి గాజులరామరం వరకు చేపడుతున్న వయా ఎల్లమ్మబండ ప్రధాన రహదారి లో జరుగుతున్న 100 ఫీట్ రోడ్డు విస్తరణ పనులను పరిశీలించిన పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ.ఈ సందర్భంగా పిఏసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ... ఉషముళ్ళపూడి కమాన్ నుండి గాజుల రామరం వెళ్లే రోడ్డు వయా ఎల్లమ్మబండ రోడ్డు నిత్యం ట్రాఫిక్ సమస్య తో ప్రజలు తీవ్ర ఇక్కట్లు పడుతున్నారు అని,ట్రాఫిక్ సమస్య పరిష్కారానికై 100 ఫీట్ రోడ్డు విస్తరణ చేపట్టడం జరిగినది అని ,దానిలో భాగంగా తీసుకోవాల్సిన చర్యల పై గతంలో అధికారులతో కలిసి ఉషముళ్ళపూడి కమాన్ నుండి సిక్కుల బస్తీ వరకు పాదయాత్ర గా స్వయంగా నడుచుకుంటూ వెళ్లడం జరిగిన సంగతి విదితమే అని పిఏసి చైర్మన్ గాంధీ తెలియచేసారు.100 ఫీట్ రోడ్డు విస్తరణలో ఉన్న అడ్డంకులను తొలగిస్తూ తీసుకోవాల్సిన చర్యల పై చర్చించి,ప్రణాళిక ను రూపొందించి రోడ్డు విస్తరణ పనులు వెంటనే చేపట్టి త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని,రోడ్డు మధ్యలో వచ్చిన బండ రాళ్ళ ను తొలగించడం జరుగుతుంది అని,యుద్ధప్రాతిపదికన రోడ్డు విస్తరణ పనులు చేపట్టాలని,రోడ్డు విభాగిని పనులు నాణ్యత ప్రమాణాలు తో చేపట్టాలని,నాణ్యత విషయంలో ఎక్కడ రాజీ పడకూడదని,నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని,అధికారులను పిఏసి చైర్మన్ గాంధీ అదేశించడం జరిగినది.ఉషముళ్ళపూడి కమాన్ నుండి సిక్కుల బస్తి వరకు ఎల్లమ్మ బండ రోడ్డు విస్తరణలో భాగంగా రోడ్డు పక్కన గల విద్యుత్ స్థంబాలను స్థాన భ్రంశం చేపట్టడం జరిగినది అని, అదేవిధంగా రోడ్డు డివైడర్ మధ్యలో సుందరికరణ పనులు చేపట్టాలని. ఎల్లమ్మబండ రోడ్డు లో తీవ్ర ట్రాఫిక్ సమస్య నెలకొంది కావున విస్తరణ పనులు త్వరితగతిన చేపట్టి ప్రజలకు అందుబాటులో కి తీసుకురావాలని, రోడ్డుల విస్తరణ పనులు పై అధికారులకు పలు సూచనలు,సలహాలు తెలియచేయడం జరిగినది. వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని,రోడ్డు మధ్యలో అడ్డంకిగా ఉన్న ఎలక్ట్రికల్ స్థంబాలను త్వరితగతిన స్థాన భ్రంశం చేయాలని, 100 ఫీట్ రోడ్డు విస్తరణ త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు త్వరలోనే అందుబాటులోకి తీసుకువస్తామని,ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కల్గకుండా చూడాలని, ఈ100 ఫీట్ రోడ్డు విస్తరణ వలన ప్రజలకు సమయం,ఇంధనం ఆదా అవుతుంది అని,మౌలిక వసతుల కల్పనలో అలసత్వం ప్రదర్శించకుండా పనులను త్వరితగతిన పూర్తి చేయాలని పిఏసి చైర్మన్ గాంధీ అధికారులను ఆదేశించడం జరిగినది.ట్రాఫిక్ సమస్య నివారణకై, నాణ్యమైన ,మన్నిక గల రోడ్లను నిర్మిస్తామని,ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని పీఏసీ చైర్మన్ గాంధీ చెప్పడం జరిగినది .ప్రజలకు ట్రాఫిక్ రహిత, సుఖవంతమైన,మెరుగైన రవాణా సౌకర్యం కొరకు శాయ శక్తుల కృషి చేస్తానని,ప్రజలకు రోడ్డు ఎంతగానో ఉపయోగపడుతుంది అని పిఏసి చైర్మన్ గాంధీ చెప్పడం జరిగినది.100 ఫీట్ రోడ్డు విస్తరణ పై అధికారులకు పలు సూచనలు, సలహాలు ఇవ్వడం జరిగినది అని,ఏ చిన్న సమస్య అయిన తన దృష్టికి తీసుకువస్తే తప్పకుండా పరిష్కరిస్తానని పీఏసీ చైర్మన్ గాంధీ తెలియచేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, హరికృష్ణ వాసులు తదితరులు పాల్గొన్నారు.





## డంపింగ్ యార్డ్ కాదు పరిశ్రమలు కావాలి.

– డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేస్తే ఎల్ హెచ్ పీ ఎస్ ఆధ్వర్యంలో ఉద్యమం తీవ్రతరం చేస్తాం.

– ఎల్ హెచ్ పి ఎస్ కొత్తూరు మండల అధ్యక్షులు బాబూరాజ్.

**కొత్తూర్ మే 08 (ప్రజా జ్యోతి):** సిద్దాపూర్ రెవెన్యూ పరిధిలో డంపింగ్ యార్డ్ ఏర్పాటు ప్రతిపాదన వెనక్కి తీసుకోవాలని లేనిపక్షంలో ఎల్ హెచ్ పి ఎస్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని ఎల్ హెచ్ పి ఎస్ మండల అధ్యక్షులు బాబూరాజ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పచ్చని పంట పొలాల్లో విషాన్ని నింపి రైతుల బతుకులు ఆగం చేయొద్దన్నారు. జవహర్ నగర్ నుండి డంపింగ్ యార్డ్ ను సిద్దాపూర్ కు తీసుకురావడం సబబు కాదన్నారు. ప్రతిష్టాత్మకమైన జాంగిర్ పీర్ దర్గా సమీపంలో డంపింగ్ యార్డ్ వేయడం శోచనీయమన్నారు. డంపింగ్ యార్డ్ వల్ల దర్గా పవిత్రత దెబ్బతింటుందని ప్రభుత్వం వెంటనే ప్రతిపాదన వెనక్కి తీసుకోవాలని అన్నారు. డంపింగ్ యార్డ్ ఏర్పాటు వల్ల స్థానిక యువత భవిష్యత్తు అంధకారం అవుతుందని పరిశ్రమలు వస్తే నిరుద్యోగ సమస్య తగ్గుతుందన్నారు ప్రభుత్వం పునరాలోచన చేసి డంపింగ్ యార్డ్ ప్రతిపాదనను వెనక్కి తీసుకోవాలని ఆయన కోరారు.



## ప్రజలందరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

– ఆల్విన్ కాలనీ డివిజన్ మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్

**కూకట్ పల్లి, మే 08 (ప్రజా జ్యోతి) :** శేరిలింగంపల్లి నియోజకవర్గం, అల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ పరిధిలోని పీజేఆర్ నగర్ కాలనీలో డివిజన్ మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ గతంలో పాదయాత్ర చేసినప్పుడు రోడ్ల మీద పేరుకుపోయిన చెత్త, మట్టి కుప్పలను తొలగించి కాలనీలను పరిశుభ్రంగా ఉంచాలని జిహెచ్ఎంసి అధికారులను ఆదేశించారు. అదే విషయన్ని శేరిలింగంపల్లి శాసనసభ్యులు, పి.ఎ.సి చైర్మన్ అరేకపూడి గాంధీ దృష్టికి తీసుకువెళ్లి, అధికారులతో మాట్లాడి పీజేఆర్ నగర్ కాలనీ లో ఉన్న చెత్త, మట్టిని తొలగించడం జరుగుతుందని వెంకటేష్ గౌడ్ తెలియచేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దశల వారీగా అన్ని కాలనీలలోని రోడ్లపై ఉన్న చెత్త, మట్టిని తొలగిస్తామని హామీ ఇచ్చారు. ప్రజలందరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుని, తడిచెత్త, పొడిచెత్తను వేరువేరుగా బస్తీకి వచ్చి చెత్త సేకరించే ఆటోలలో మాత్రమే వేయాలని, చెత్తను నాలాలలో గాని, రోడ్లమీద గాని, చెరువులలో గాని వేయవొద్దని ప్రజలకు తెలియచేసారు. జిహెచ్ఎంసి సిబ్బంది, కాలనీ అసోసియేషన్ సభ్యులు కలిసికట్టుగా పనిచేసి చెత్తను రోడ్లమీద వేయకుండా ప్రజలలో అవగాహన తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు భాస్కర్, ఎస్.ఆర్.పి నాగేశ్వర నాయక్, ఎస్.ఎఫ్.ఎ మల్లేష్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## పశు వైద్య శిబిరాలను రైతులు వినియోగించుకోవాలి

-నట్టల నివారణకు మందుల పంపిణీ

-పాడి రైతులు పశు వైద్యుల సలహాలు తీసుకోవాలి

-గ్రామ సర్పంచ్ హేమలత లాల్ రెడ్డి

**పెద్దేముల్ మే 8 ప్రజా జ్యోతి :-** ప్రస్తుత వేసవిలో నిర్వహించే పశు వైద్య శిబిరాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని గాజీపూర్ గ్రామ సర్పంచ్ హేమలత లాల్ రెడ్డి సూచించారు. గురువారం రోజు పెద్దేముల్ మండలం గాజీపూర్ గ్రామంలో 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా పశు వైద్య, పశుసంవర్ధక శాఖ ద్వారా పశు వైద్య శిబిరాన్ని నిర్వహించడం జరిగిందని పశు వైద్యాధికారి దీప్తి రైతులకు సూచించారు.ఇట్టి వైద్య శిబిరంలో పశువులకు ఉచిత గర్భకోశ వ్యాధుల నివారణకు చికిత్స శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా పశు వైద్య అధికారి దీప్తి మాట్లాడుతూ పశువులకు నట్టలను నివారించేందుకు నట్టల మందులు వేయించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ హేమలత లాల్ రెడ్డి,పశు వైద్య సిబ్బంది కృష్ణ,శేఖర్, శ్రీనివాస్, సిద్ధిక్, నరేందర్, శివ, స్థానిక గ్రామ ప్రజలు రైతులు పాల్గొన్నారు.





## మైల్వార్ గ్రామంలో వడ్ల కొనుగోలు కేంద్రం ప్రారంభం

సొసైటీ చైర్మన్ వెంకట్రాంరెడ్డి చేతుల మీదుగా ప్రారంభోత్సవం

**బషీరాబాద్ మే 8 ప్రజా జ్యోతి :**బషీరాబాద్ మండలంలోని మైల్వార్ గ్రామంలో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం సొసైటీ చైర్మన్ వెంకటరామిరెడ్డి ప్రారంభించారు. రైతులు తమ పంటను మధ్యవర్తుల వద్దకు కాకుండా నేరుగా ప్రభుత్వం కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చి విక్రయించుకోవాలని ఆయన సూచించారు. రైతులకు సరియైన ధర లభించేలా ప్రభుత్వము చర్యలు చేపట్టిందని మద్దతు ధర బోనసు ఇవ్వడం జరుగుతుందని పేర్కొన్నారు. కొనుగోలు కేంద్రంలో తూకం రవాణా చెల్లింపు పారదర్శకంగా నిర్వహిస్తున్నామని అధికారులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ మాధవరెడ్డి, సొసైటీ బ్యాంక్ అధికారి రాజశేఖర్, ఏఎంసి డైరెక్టర్ సోంపల్లి వనమాల, సొసైటీ డైరెక్టర్ హనుమంత్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ కాళీద్, ఉప సర్పంచ్ తమన్న, వార్డ్ మెంబర్ స్వాతి, సొసైటీ సిబ్బంది నరేష్, గ్రామ పెద్దలు రైతులు తదితరులు పాల్గొన్నారు.




## ప్రజలకు మౌలిక వసతులు కల్పించడమే లక్ష్యం

--- రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

శంషాబాద్ లో 597.44 లక్షల నిధులతో సీసీ రోడ్ల నిర్మాణ పనులకు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ శంకుస్థాపన



**రాజేంద్రనగర్, మే 08 (ప్రజా జ్యోతి)** ప్రజలకు మౌలిక వసతులు కల్పించడమే లక్ష్యం అని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పేర్కొన్నారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని శంషాబాద్ సర్కిల్ 18 లోని శంషాబాద్, కొత్వాల్ గూడ డివిషన్‌లలో 597.44 లక్షల నిధులతో శుక్రవారం శంషాబాద్ జోనల్ కమిషనర్ చంద్రకళ లతో కలిసి రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రజాష్ గౌడ్ నూతన సీసీ రోడ్ల పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్నారు. గ్రేటర్ హైదరాబాద్ అభివృద్ధి కొరకు ముఖ్యమంత్రి సిద్ధంగా ఉన్నారని అన్నారు. గ్రేటర్ హైదరాబాద్ లో నగర ప్రజలకు మౌలిక వస్తువులు కల్పించడం కొరకు కృషి చేస్తున్నామన్నారు. శంషాబాద్ వేగంగా అభివృద్ధి చెందుతున్న జిహెచ్ఎంసి సర్కిల్లో ఒకటి అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో చర్చించి మిగిలి ఉన్న పనులకు నిధులు మంజూరు చేసేలా కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఎస్సీ కిష్టప్ప, నాయకులు గణేష్ గుప్తా, దూడల వెంకటేష్ గౌడ్, బండి గోపాల్ యాదవ్,మహేందర్ రెడ్డి, మహేందర్ ముదిరాజ్, జగన్ గౌడ్, ఆనంద్,శ్రీకాంత్ గౌడ్, ఆయిల్ కుమార్,యాదయ్య గౌడ్,సంతోష్ గౌడ్, రాంనాథ్,ప్రభాకర్, సురేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## జోనల్ కమిషనర్ శ్రీ వికాస్ మహతోను కలిసిన పాశం అశోక్ గౌడ్

**రంగారెడ్డి జిల్లా ఎల్బీనగర్ (ప్రజా జ్యోతి) ప్రతినిధి:** ఎల్బీనగర్ జోనల్ కమిషనర్‌గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన శ్రీ వికాస్ మోహంతో వనస్థలిపురం హైదరాబాద్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పాశం అశోక్ గౌడ్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.



## అర్హులైన పేదలకు సంక్షేమ పథకాలు

- చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య
- ఇందిరమ్మ ఇళ్లను ప్రారంభించిన ఎమ్మెల్యే





**చేవెళ్ల, మే 8(ప్రజా జ్యోతి):** ప్రభుత్వం అర్హులైన ప్రతి పేద కుటుంబానికి సంక్షేమ పథకాలు అందించేందుకు కట్టుబడి పనిచేస్తోందని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. చేవెళ్ల మున్సిపాలిటీ పరిధిలోని 11వ వార్డు ఇబ్రహీంపల్లి, జాజుగుట్టలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇళ్లను మున్సిపల్ చైర్‌పర్సన్ దేవర సమత వెంకట్ రెడ్డి, కౌన్సిలర్ ఫైండ్ల మధుసూదన్ రెడ్డితో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...పేదల సొంతింటి కలను సాకారం చేసేందుకు ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని చేపడుతోందన్నారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు చేరేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, సర్పంచుల మాజీ జిల్లా అధ్యక్షుడు రెడ్డి శెట్టి మధుసూదన్ గుప్త, మాజీ ఉప సర్పంచులు టేకులపల్లి శ్రీనివాస్, నర్సింలు, మాజీ వార్డు సభ్యుడు రవీందర్ గౌడ్, నాయకులు సుదర్శన్ రెడ్డి, జగన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాని మోడీ బహిరంగ సభను జయప్రదం చేయండి: అత్తికారి మల్లేష్



**బాలానగర్, మే 08 (ప్రజా జ్యోతి) :** ఈ నెల 10 వ తేదీన సికింద్రాబాద్ పేరేడ్ గ్రౌండ్లో ప్రధాని మోది బహిరంగ సభను జయప్రదం చేయాలని బిజెపి కూకట్ పల్లి నియోజకవర్గం సీనియర్ నాయకుడు అత్తికారి మల్లేష్ ప్రజలకు పిలుపునిచ్చారు. శుక్రవారం బాలానగర్ డివిజన్ పరధిలోని ఇందిరానగర్ లో బీజేపీ కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వర్ రావు సూచనలమేరకు ఈ నెల 10వ తేదీన నిర్వహించబడనున్న ప్రధాని నరేంద్ర మోదీ బహిరంగ సభ విజయవంతం కోసం స్థానిక నాయకులతో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ బాలానగర్ డివిజన్ అధ్యక్షులు డా. కిరణ్ హాజరై మాట్లాడుతూ నేడు ప్రపంచ దేశాలు భారతదేశాన్ని గౌరవంగా చూడటానికి కారణం నరేంద్ర మోదీ తీసుకున్న ధైర్యమైన నిర్ణయాలు, పారదర్శక పాలన, దేశభక్తి"అని పేర్కొన్నారు."ప్రతి పేద కుటుంబానికి ఇల్లు, ప్రతి ఇంటికి గ్యాస్, ప్రతి రైతుకు గౌరవం, ప్రతి యువకుడికి అవకాశాలు, ప్రతి మహిళా భద్రత – ఇవన్నీ మోదీ ప్రభుత్వ సంకల్పానికి నిదర్శనం అన్నారు. దేశం అభివృద్ధి చెందాలంటే నిజాయితీ గల నాయకత్వం అవసరమని పేర్కొన్నారు. అనంతరం అత్తికారి మల్లేష్ మాట్లాడుతూ గత ఎన్నికల్లో ప్రజలు కుటుంబ పాలనను, అవినీతి రాజకీయాలను తిరస్కరించి అభివృద్ధి రాజకీయాలకు మద్దతు ఇచ్చారని తెలిపారు. దేశం బలంగా ఉండాలంటే బీజేపీ మరింత బలపడాలని, ప్రతి కార్యకర్త ఒక సైనికుడిలా పని చేయాలని పిలుపునిచ్చారు. సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్ లో జరిగే మోదీ బహిరంగ సభ దేశ భవిష్యత్తుకు మార్గదర్శక సభ అవుతుందని, బాలానగర్ మండలం నుండి భారీ ఎత్తున ప్రజలు, నాయకులు, కార్యకర్తలు తరలివచ్చి సభను విజయవంతం చేయాలని మల్లేష్ కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రావు, డివిజన్ వైస్ ప్రెసిడెంట్ అనిల్, సీనియర్ నాయకులు అర్జున్, సురేందర్, రాజు, విజయ్, బాలస్వామి, నాగరాజు సురేష్, కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## చేగూర్ సింగిల్ విండో చైర్మన్ మున్నూరు పద్మారావుకు సన్మానించిన

- కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు లింగారం సురేష్ గౌడ్



**కొత్తూర్ మే 08 (ప్రజా జ్యోతి):** కొత్తూరు మున్సిపాలిటీ లోని రాఘవేంద్ర హోటల్ వద్ద కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు లింగారం సురేష్ గౌడ్ ఆధ్వర్యంలో చేగూర్ సింగిల్ విండో చైర్మన్ మున్నూరు పద్మారావుకు ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా పూలమాలలు, శాలువాలతో సత్కరించి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సహకార సంఘాల అభివృద్ధికి చైర్మన్‌గా మున్నూరు పద్మారావు సమర్థవంతంగా పనిచేయాలని ఆకాంక్షించారు.రైతుల సంక్షేమం, వ్యవసాయ రంగ అభివృద్ధి కోసం ఆయన నాయకత్వం కీలకమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గూడూరు గ్రామ సర్పంచ్ దయానంద్ గుప్తా,మక్తగూడెం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మల్లేష్‌తో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొని తమ శుభాకాంక్షలు తెలిపారు.

# జనగణనలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలి






- చేవెళ్ల మున్సిపల్ చైర్‌పర్సన్ దేవర సమత వెంకట్‌రెడ్డి పిలుపు

**చేవెళ్ల మే 08(ప్రజా జ్యోతి):** జనాభా లెక్కలు దేశాభివృద్ధికి కీలకమని, ప్రతి కుటుంబం తప్పనిసరిగా స్వీయ జనగణనలో పాల్గొనాలని చేవెళ్ల మున్సిపల్ చైర్‌పర్సన్ దేవర సమత వెంకట్ రెడ్డి పిలుపునిచ్చారు. జనగణన--2027 సెల్ఫ్ ఎన్యుమరేషన్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం చేవెళ్ల మున్సిపల్ కార్యాలయం నుంచి శంకర్‌పల్లి చౌరస్తా వరకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత తొలిసారిగా జరుగుతున్న జనాభా లెక్కల ప్రక్రియలో ప్రజలు బాధ్యతగా పాల్గొని సరైన వివరాలు నమోదు చేయాలని కోరారు. ప్రజల జనాభా ఆధారంగానే ప్రభుత్వ పథకాలు, పాఠశాలలు, ఆసుపత్రులు, మౌలిక వసతుల ప్రణాళికలు రూపొందుతాయని తెలిపారు. జనాభా లెక్కలు నమోదు చేయించడం వల్ల రేషన్ కార్డులు, సంక్షేమ పథకాల అమలులో ఎలాంటి సమస్యలు ఉండవని స్పష్టం చేశారు. ప్రతి ఒక్కరూ సెల్ఫ్ ఎన్యూమరేషన్ ప్రక్రియను విజయవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ యాదగిరి, కౌన్సిలర్లు బందారి శైలజ ఆగిరెడ్డి, మద్దెల శ్రీనివాస్, అత్తెల్లి మనీషా అనంతరెడ్డి, కరికే మీనాక్షి సత్యనారాయణ, దేవులపల్లి శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్ యాదవ్, మహిళా సంఘాల నాయకులు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

# దశల వారీగా బాకారం గ్రామాన్ని అభివృద్ధి





సీసీ రోడ్డు పనులకు శ్రీకారం చుట్టిన సర్పంచ్ ఎల్గని వెంకటేష్ గౌడ్

**మొయినాబాద్, మే 08 (ప్రజా జ్యోతి):** గ్రామ అభివృద్ధే తమ ప్రధాన లక్ష్యమని, దశల వారీగా బాకారం జాగీర్ గ్రామాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్తామని గ్రామ సర్పంచ్ ఎల్గని వెంకటేష్ గౌడ్ పేర్కొన్నారు. గ్రామ ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించేందుకు పలు అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నామని తెలిపారు. శుక్రవారం బాకారం జాగీర్ గ్రామంలో సర్పంచ్ ఎల్గని వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో ఉపసర్పంచ్ సుభాష్ చంద్రబోస్ రెడ్డి, వార్డు సభ్యులతో కలిసి హనుమాన్ దేవాలయం నుంచి సీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ గ్రామ అభివృద్ధికి పాలకవర్గం చేస్తున్న కృషిని అభినందించారు. సీసీ రోడ్డు నిర్మాణంతో ప్రజలకు రాకపోకలు సులభతరం అవుతాయని, ముఖ్యంగా వర్షాకాలంలో ఎదురయ్యే ఇబ్బందులు తొలగిపోతాయని స్థానికులు పేర్కొన్నారు. గ్రామంలో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ మరిన్ని పనులు త్వరలో ప్రారంభిస్తామని సర్పంచ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో 1వ వార్డు సభ్యుడు కొంతం నాగేశ్వర్ రెడ్డి, ఇతర వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు,

## త్రాగునీటి కష్టాలను తీర్చండి

ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవి రెడ్డి సుధీర్ రెడ్డి



**రంగారెడ్డి జిల్లా ఎల్బీనగర్ (ప్రజా జ్యోతి) ప్రతినిధి :** ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి వాటర్ వర్క్స్ మరియు సీవరేజ్ బోర్డు ఎండీ అశోక్ రెడ్డి నీ కలిసి నియోజకవర్గంలోని తాగునీరు, డ్రైనేజీ సమస్యలపై చర్చించారు. చంపాపేట్ డివిజన్ క్రాంతినగర్ కాలనీలో బోర్‌వెల్ విద్యుత్ కనెక్షన్ పునరుద్ధరణతో పాటు రూ.6.38 లక్షల బకాయి బిల్లుల సమస్యను పరిష్కరించాలని కోరారు. అలాగే బి.ఎన్.రెడ్డి నగర్ సాగర్ కాంప్లెక్స్ ప్రాంతంలో ట్రంక్ లైన్ మంజూరు చేయాలని, సరూర్‌నగర్ చెరువు పరిధిలోని 2.5 ఎం ఎల్ డి సామర్థ్యాన్ని 9-10 ఎం ఎల్ డి వరకు పెంచాలని విజ్ఞప్తి చేశారు. శివారు ప్రాంతాల్లో ప్రతి ఇంటికి మంచినీటి సౌకర్యం కల్పించాలని ఎమ్మెల్యే కోరగా, ఎండీ సంబంధిత అధికారులకు తగు ఆదేశాలు జారీ చేస్తామని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.

## ఎస్ బి ఐ లో ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి:

-జనరల్ సెక్రటరీ కె శ్రీనివాస శాండిల్య




**శేరిలింగంపల్లి, మే 08 (ప్రజాజ్యోతి):**జాతీయ పింఛను వ్యవస్థ పరిధిలోకి వచ్చే ఉద్యోగులకు పింఛను నిధి నిర్వాహకులను ఎంచుకునే అవకాశాన్ని అమలు చేయాలని ఫెడరేషన్ డిమాండ్ చేస్తోంది. 2019 నుండి నియమితులైన ఉద్యోగులకు ఇంటర్ సర్కిల్ బదిలీ సౌకర్యాలను పునరుద్ధరించాలని ఫెడరేషన్ డిమాండ్ చేస్తోంది. దీ కెరీర్ ప్రోగ్రెషన్ స్కీమ్‌ను సమీక్షించాలని, మెడికల్ రీయింబర్స్‌మెంట్ స్కీమ్‌ను మెరుగుపరచాలనిపెండింగ్‌లో ఉన్న పెన్షన్ సంబంధిత సమస్యలను పరిష్కరించాలని, హెచ్ఆర్ఎంఎస్ సంబంధిత సమస్యలను తక్షణమే పరిష్కరించాలని, ఎస్‌బిఐ బోర్డులో వర్క్‌మెన్ ఎంప్లాయీ డైరెక్టర్‌ను నియమించాలని, మరియు ప్రావిడెంట్ ఫండ్ ట్రస్టీలుగా ఉద్యోగుల ప్రతినిధులను నామినేట్ చేయాలని ఏఐఎస్‌బిఐఎస్ఎఫ్ నిరంతరం డిమాండ్ చేస్తూ వస్తోంది.ఈ డిమాండ్ల మేరకు ఫెడరేషన్ ఇప్పటికే దేశవ్యాప్తంగా బ్యాడ్జీలు ధరించడం, భోజన విరామ ప్రదర్శనలు, మౌన నిరసనలు, ధర్నాలు, కొవ్వొత్తుల ప్రదర్శనలు, సోషల్ మీడియా ప్రచారాలు, పార్లమెంట్ సభ్యులకు, ఆర్థిక మంత్రికి, మరియు ప్రధాన మంత్రికి వినతి పత్రాలు సమర్పించామని తెలిపారు. ఉద్యోగుల న్యాయబద్ధమైన డిమాండ్లను పరిష్కరించాలని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్టాఫ్ యూనియన్ హైదరాబాద్ సర్కిల్ జనరల్ సెక్రటరీ కె. శ్రీనివాస శాండిల్య కోరారు.ఈ కార్యక్రమంలో ఆలిండియా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్టాఫ్ ఫెడరేషన్ జనరల్ సెక్రెటరీ ఎల్. చంద్రశేఖర్ పాల్గొన్నారు.

## పశువైద్య శిబిరాలను ఉపయోగించుకోండి

సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు ఎర్రోళ్ల జగన్

డాక్టర్ స్ఫూర్తి ఆధ్వర్యంలో పశువులకు ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం





**కొత్తూర్ మే 08 (ప్రజా జ్యోతి):** పశు వైద్యశిబిరాలను ప్రతి రైతు ఉపయోగించుకోవాలని సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు ఎర్రోళ్ల జగన్ అన్నారు.99 రోజులు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక రైతు వార్షికోత్సవంలో భాగంగా కొత్తూరు మండలంలోని పెంజర్ల గ్రామంలో డాక్టర్ స్ఫూర్తి ఆధ్వర్యంలో ఉచిత పశు ఆరోగ్య,గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సర్పంచ్ల సంఘం మండల అధ్యక్షుడు ఎర్రోళ్ల జగన్ హాజరై పశువులకు టీకాలు వేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ..ఈ శిబిరాల్లో ఉచిత పశు వైద్యులచే ఉచిత వైద్యంతో పాటు తేలికపాటి శస్త్రచికిత్సలు నిర్వహించారు. ఎదకు రాని,చూలు కట్టని పశువుల గర్భకోశ వ్యాధులకు పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ స్ఫూర్తి మాట్లాడుతూ..జరిగిన పశువైద్య శిబిరంలో 100 గొర్రెలకు చిటిక రోగం వ్యాధి నివారణ టీకాలు వేశారు.ఆవులు 20 పశువులకు సాధారణ చికిత్సలు,31 గర్భకోశ వ్యాధులకు చికిత్సలు పశువులకు నట్టల నివారణ 124 గొర్రెలు,మేకలకు నట్టల నివారణ మందును అందించామన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శాంతన్ రెడ్డి, పశువైద్య సిబ్బంది స్వరూప్ కుమార్,రవికుమార్, గోపాల్,మిత్రులు రాజకుమార్, బుచ్చిలింగం,పాడి రైతులు మామిడి సురేందర్ రెడ్డి,దేవేందర్ రెడ్డి, జంగయ్య,కమ్మరి పోచయ్య,గణేష్ రెడ్డి,గొర్రెల పెంపక దారులు వన్నం కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఎంబి పాలి క్లినిక్ డయాగ్నెట్ సెంటర్ ఘనంగా ప్రారంభోత్సవం



**రంగారెడ్డి జిల్లా ఎల్బీనగర్ (ప్రజా జ్యోతి) ప్రతినిధి:** చంపాపేట్ డివిజన్ పరిధిలో దుర్గానగర్ కాలనీలో ఎంబి పాలి క్లినిక్ డయాగ్నస్టిక్ సెంటర్‌ను ఘనంగా ప్రారంభించారు. కార్యక్రమానికి రంగారెడ్డి జిల్లా కబడ్డీ చైర్మన్ మద్ది కరుణాకర్ రెడ్డి, మాధవ నగర్ కాలనీ అధ్యక్షుడు గోపాల్ ముదిరాజ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. నిర్వాహకుడు డాక్టర్ భాను చందర్ మాట్లాడుతూ ఆధునిక వైద్య సదుపాయాలు, ల్యాబ్ టెస్టులు, ఎక్స్‌రే, అల్ట్రాసౌండ్, ఫిజియోథెరపీ, ఈసీజీ వంటి సేవలను ప్రజలకు అందుబాటులో ఉంచనున్నట్లు తెలిపారు. స్థానిక ప్రజలు ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలని అతిథులు సూచించారు. ఈ కార్యక్రమంలో చంపాపేట్ డివిజన్ బిఆర్ఎస్ మాజీ అధ్యక్షులు చీర శ్రీనివాస్, బిఆర్ఎస్ నాయకులు ఎం మా భాష బాలమురళి బాల ఉదయ్ భక్తుల శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# నకిలీ యజమానుల అవతారమెత్తి రూ.16 లక్షల మోసం

**- ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలింపు**
**- చాకచక్యంగా పట్టుకున్న కొత్తూరు పోలీసులు అభినందించిన డీసీపీ శిరీష**



**కొత్తూర్ మే 08 (ప్రజా జ్యోతి):** నిర్మాణంలో ఉన్న భవనాలకు తామే యజమానులమని నమ్మించి, రెడీమిక్స్ కాంక్రీట్ సరఫరాదారులను బురిడీ కొట్టిస్తున్న ఇద్దరు నిందితులను కొత్తూరు పోలీసులు అరెస్ట్ చేశారు. వారి వద్ద నుండి నగదుతో పాటు కారు, సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు.పోలీసుల తెలిపిన వివరాలు ప్రకారం..షాద్‌నగర్‌కు చెందిన చిల్లా సూర్య ప్రతాప్ రెడ్డి రెడీమిక్స్ కాంక్రీట్ వ్యాపారం నిర్వహిస్తున్నారు.మే 2వ తేదీన కమ్మరి రమేష్ (అలియాస్ విశాల్) అనే వ్యక్తి సూర్య ప్రతాప్ రెడ్డిని సంప్రదించి, కొత్తూరులో తనకు ఓ భవనం ఉందని, దానికి కాంక్రీట్ కావాలని కోరాడు. తాను ఆ భవన యజమానినని నమ్మించిన విశాల్, రూ. 50,000 అడ్వాన్స్ చెల్లించి కాంక్రీట్ ఆర్డర్ ఇచ్చాడు. మిగిలిన రూ. 4,23,500 పని పూర్తయ్యాక ఇస్తానని ఒప్పందం చేసుకున్నాడు.తీరా పని పూర్తయ్యాక, డబ్బులు అడగగా బ్యాంకు ద్వారా బదిలీ చేస్తానని చెప్పి ఫోన్ స్విచ్ ఆఫ్ చేశాడు. అనుమానం వచ్చిన బాధితుడు భవనం వద్దకు వెళ్లి విచారించగా, విశాల్ ఆ భవన యజమాని కాదని, అసలు యజమాని నుండి విశాల్ అప్పటికే కాంక్రీట్ పనికి సంబంధించిన పూర్తి డబ్బును వసూలు చేసుకున్నాడని తెలిసి నిర్ఘాంతపోయాడు. నిందితులు కమ్మరి రమేష్ (ఏ1) మరియు వేముల ప్రేమ్ కుమార్ (ఏ2) కలిసి పథకం ప్రకారం కొత్తగా నిర్మిస్తున్న ఇళ్లను గుర్తించేవారు. తామే యజమానులమని అబద్ధం చెప్పి రెడీమిక్స్ సరఫరాదారులను సంప్రదించేవారు. అడ్వాన్స్ ఇచ్చి కాంక్రీట్ వేయించేవారు. అనంతరం అసలు యజమానుల నుండి డబ్బులు వసూలు చేసుకుని, సరఫరాదారులకు మాత్రం చెల్లించకుండా పరారయ్యేవారు.ఇదే తరహాలో వీరు చేవెళ్ల, గజ్వేల్, చాంద్రాయణగుట్ట, గచ్చిబౌలి ప్రాంతాల్లో సుమారు రూ. 16,50,000 వరకు వసూలు చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి.మే 8వ తేదీన ఇన్ముల్నర్వ గ్రామంలో మరో మోసానికి రెడీ అవుతుండగా, కొత్తూరు పోలీసులు చాకచక్యంగా నిందితులను పట్టుకున్నారు. నిందితుల నుండి రూ. 2,39,500 నగదు ఎర్టిగా కారు (TS-29-G-6888) ఒక ఐఫోన్ సహా మొత్తం 4 స్మార్ట్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు.షాద్‌నగర్ ఏసీపీ లక్ష్మీనారాయణ పర్యవేక్షణలో కొత్తూరు ఇన్‌స్పెక్టర్ జి. నర్సయ్య మరియు సిబ్బంది ఈ కేసును ఛేదించారు. ఈ సందర్భంగా నిందితులను పట్టుకున్న పోలీసు సిబ్బందిని డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ (సీహెచ్. శిరీష) అభినందించారు.

# జన గణనలో ప్రజలంతా భాగస్వాములు కావాలి





- తహసిల్దార్ అయ్యప్ప
- సెల్ఫ్ ఎన్యూమరేషన్ పై అవగాహన, ర్యాలీ
- జనాభా గణనలో స్వీయ గణన ప్రధానమైనది
- ఏప్రిల్ 26 నుంచి మే 10 వరకు స్వీయ గణన
- మే 11 నుంచి జూన్ 9 వరకు గృహ గణన

**యాచారం, మే 08 (ప్రజాజ్యోతి):** ఆన్లైన్ ద్వారా డిజిటల్ విధానంలో ప్రజలంతా తమ కుటుంబ వివరాలను పొందుపరచడమే సెల్ఫ్ ఎన్యుమరేషన్ విధానం అని తహసిల్దార్ అయ్యప్ప అన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం గ్రామపంచాయతీ కార్యాలయం నుంచి బస్టాండ్ వరకు తహశీల్దార్ ఆధ్వర్యంలో స్వీయ జన గణనపై సెల్ఫ్ ఎన్యూమరేషన్ ర్యాలీ నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఎన్యూమరేటర్లు ఇంటికి రాకముందే గృహ వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసే ప్రక్రియ అన్నారు. జనాభా గణన రెండు దశల్లో కొనసాగుతుందని మొదటి దశలో గృహ గణనగాను, రెండవ దశలో జనాభా గణన ఉంటుందన్నారు. స్వీయ గణన ఏప్రిల్ 26 నుంచి మే 10 వరకు, ఇండ్లకు గణన దశ - శ్రీ మే 11 నుంచి జూన్ 9 వరకు కొనసాగుతుందన్నారు. ముందుగా స్వీయ గణన అనంతరం జనాభా గణన చేపట్టనున్నట్లు చెప్పారు. స్వీయ గణనలో ప్రజలంతా భాగస్వాములై ప్రతి ఒక్కరూ స్వీయ గణన చేసుకోవాలన్నారు. జనాభా గణనలో స్వీయ గణన ప్రధానమైనదని చెప్పారు. కార్యక్రమంలో సర్పంచ్ మస్కు అనిత శరణం, ప్రభుత్వ టీచర్లు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## రామంతాపూర్ డివిజన్ బండారి రాజారెడ్డి ప్రథమ వర్ధంతి వేడుకలు

- ఘనంగా నివాళులర్పించిన బిఆర్ఎస్ సీనియర్ నాయకులు గంధం నాగేశ్వరరావు





**ఉప్పల్, మే 8, మన ప్రజాశక్తి :** ఉప్పల్ నియోజకవర్గం తోలి ఎమ్మెల్యే దివంగత మహానేత బండారి రాజిరెడ్డి ప్రథమ వర్ధంతి సందర్భముగా ఎమ్మెల్యే లక్ష్మా రెడ్డి ఆదేశాలమేరకు, బిఆర్ఎస్ నాయకులు గంధం నాగేశ్వరావు అద్వర్యం లో హైద్రాబాద్ పబ్లిక్ స్కూల్ దగ్గర బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఘనంగా నివాళులు అర్పించారు అలాగే వాహనదారులకు ప్రజలకు ఉచితంగా చల్లటి మజ్జిగను అందించడం జరిగింది ఈ కార్యక్రమం లో బిఆర్ఎస్ నాయకులు పాలకూరి శ్రీకాంత్ గౌడ్, సంబటి నరేష్ రామసహాయం శ్రీనివాస్ రెడ్డి ,సురం శంకర్ ,చాంద్ పాషా ,కొప్పు నర్సింగ్ రావు జహాంగీర్ ,దయాకర్ రెడ్డి ,శంకర్ అన్న శ్రీకాంత్ గౌడ్, కిట్టు ,జేసీబీ రాజు , మద్దూరి శ్రీనివాస్ మహేందర్ సాగర్ మనీష్ మారుతీ బాబురావు వంశీ ,మున్నా ప్రేమ్ భాయ్ లడ్డు సురేష్ మహిళా సోదరీమణి లక్ష్మి అక్క తదితరులు పాల్గొన్నారు

## మోదీ సభ విజయవంతానికి కృషి చేయాలి

- బీజేపీ జిల్లా కార్యదర్శి గౌండ్ల కృష్ణ గౌడ్ పిలుపు



**చేవెళ్ల, మే 8 (ప్రజా జ్యోతి):** హైదరాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో మే 10 న నిర్వహించనున్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ బహిరంగ సభను విజయవంతం చేసేందుకు పార్టీ శ్రేణులు సమష్టిగా కృషి చేయాలని బీజేపీ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి గౌండ్ల కృష్ణ గౌడ్ కోరారు. సభకు భారీ ఎత్తున కార్యకర్తలు, ప్రజలు తరలివచ్చేలా నాయకులు ముందుండి పనిచేయాలని సూచించారు. శుక్రవారం చేవెళ్లలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత కార్యకర్తలపై ఉందన్నారు. దేశ అభివృద్ధిలో ప్రధాని మోదీ నాయకత్వం కీలకమని పేర్కొన్నారు. ప్రజల్లో బీజేపీపై ఆదరణ రోజురోజుకూ పెరుగుతోందని, మోదీ నాయకత్వానికి దేశవ్యాప్తంగా మద్దతు లభిస్తోందని అన్నారు. సభ విజయవంతం కోసం గ్రామ స్థాయి నుంచే ఏర్పాట్లు చేపట్టాలని, ప్రతి కార్యకర్త బాధ్యతతో వ్యవహరించాలని సూచించారు. . పార్టీ శ్రేణులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## చిలుకానగర్ చౌరస్తాలో పండరి రాజారెడ్డి ప్రథమ వర్ధంతి వేడుకలు

నివాళులర్పించిన బి ఆర్ఎస్ నాయకులు పల్లె నర్సింగరావు
చిలుక నగర్ టిఆర్ఎస్ నాయకులు




**ఉప్పల్, మే 8, ప్రజా జ్యోతి:** ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నగారి, ఆదేశాల మేరకు బిఆర్ఎస్ పార్టీ చిలకనగర్ డివిజన్ మాజీ అధ్యక్షులు పల్లె నర్సింగ్ రావు గారి ఆధ్వర్యంలో ఈరోజు ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే బండారి రాజిరెడ్డి గారీ ప్రథమ వర్ధంతి సందర్భంగా చిలుక నగర్ డివిజన్లో చిలుక నగర్ చివరస్తాలో ఆ మహానేత చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించడం జరిగింది .ఈ కార్యక్రమానికి విచ్చేసిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు కొంపెల్లి రవీందర్ ముదిరాజ్ ,జల్లి మోహన్, గుడి మధుసూదన్ రెడ్డి ,ఈరెల్లి రవీందర్ రెడ్డి ,కొంపెల్లి రాజకుమార్, పొట్టేళ్ల రాజు, పాపిరెడ్డి, యాదగిరి, సంతోష్ రెడ్డి, సదనం చారి, మరియు టిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొనడం జరిగింది.

## నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

- ట్రాఫిక్ డిసిపి శివమ్ ఉపాధ్యాయ
- కీలక జంక్షన్లలో ట్రాఫిక్ పరిస్థితులపై డీసీపీ సమీక్ష






**చేవెళ్ల మే 08(ప్రజా జ్యోతి):** ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఫ్యూచర్ సిటీ కమిషనరేట్ ట్రాఫిక్ డీసీపీ శివమ్ ఉపాధ్యాయ హెచ్చరించారు. శుక్రవారం మొకిల, శంకర్‌పల్లి, చేవెళ్ల జంక్షన్లను సందర్శించిన ఆయన ట్రాఫిక్ పరిస్థితులను పరిశీలించారు. జంక్షన్ల వద్ద ట్రాఫిక్ రద్దీ, వాహనాల రాకపోకలను గమనించిన డీసీపీ సిబ్బందికి పలు సూచనలు చేశారు. రోడ్డు భద్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ట్రాఫిక్ నిర్వహణ చేపట్టాలని ఆదేశించారు. అనంతరం చేవెళ్ల ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ను సందర్శించి డ్రింక్ అండ్ డ్రైవ్ కేసుల నమోదు విధానాన్ని పరిశీలించారు. స్టేషన్‌లోని ట్రాఫిక్ పరికరాలను తనిఖీ చేసి వాటి వినియోగంపై అధికారులకు సూచనలు ఇచ్చారు. ట్రాఫిక్ నిబంధనలు అతిక్రమించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని చేవెళ్ల ట్రాఫిక్ ఎస్‌హెచ్‌ఓ సతీష్ కు డీసీపీ ఆదేశాలు జారీ చేశారు.

## పశు వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోండి

- పశు వైద్యులు డాక్టర్ శిరీష
- అల్లవాడ గ్రామంలో ఉచిత పశువైద్య శిబిరం



**చేవెళ్ల, మే 8(ప్రజా జ్యోతి):** ప్రభుత్వం నిర్వహిస్తున్న పశువైద్య శిబిరాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని పశు వైద్యులు శిరీష సూచించారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళికల పశు వైద్య మరియు పశు సంవర్ధక శాఖ పశు గణాభివృద్ధి శాఖ రైతు వారోత్సవంలో భాగంగా గురువారం అల్లవాడ గ్రామంలో ఉచిత పశువైద్య శిబిరం నిర్వహించారు. గ్రామ సర్పంచ్ జుట్టు లావణ్య యాదయ్య, ఉపసర్పంచ్ మధుసూదన్ రెడ్డి శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ శిరీష మాట్లాడుతూ.. పశువుల ఆరోగ్య సంరక్షణపై రైతులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. శిబిరంలో 19 దూడలకు నట్టల నివారణ మందులు తాపించగా, 38 పశువులకు గర్భకోశ వ్యాధి చికిత్స అందించారు. మేకలకు 136 నట్టల నివారణ మందులు తాగించారు. గోమార్లు, పిడుదుల నివారణ మందులు పంపిణీ చేయడంతో పాటు రూ.75 సబ్సిడీపై గడ్డి విత్తనాలు సరఫరా చేశారు. ఈ కార్యక్రమంలో పశువైద్య అధికారి దేవేందర్ రెడ్డి, ఏఈఓ బాలకోటేశ్వర్, ఎల్ఎస్ఏలు, గోపాలమిత్రలు, రైతులు పాల్గొన్నారు

## ఉప్పల్ నియోజకవర్గం ప్రథమ ఎమ్మెల్యే బండారి రాజారెడ్డి ప్రథమ వర్ధంతి

కాలేరు యమునా బాయ్ ట్రస్ట్ ఆధ్వర్యంలో హోమియోపతి వైద్యశాలలో కూలర్ పంపిణీ



**ఉప్పల్, మే 8, ప్రజా జ్యోతి :** ఉప్పల్ నియోజకవర్గం ఎమ్మెల్యే బండారి రాజారెడ్డి ప్రథమ వర్ధంతి సందర్భంగా కాలేరు యమునా బాయ్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రామంతపూర్ ప్రధాన రహదారిలో గల జెపీఎస్ హోమియోపతి కళాశాలలో వైద్యశాలలో వేసవికాలం సందర్భంగా రోగుల కోసం ప్రత్యేకంగా కూలర్లను బహుమానం చేసిన కాలేరు జై నవీన్ ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉప్పల్ నియోజకవర్గం ఏర్పడిన తర్వాత మొట్టమొదటి ఎమ్మెల్యేగా బండారి రాజారెడ్డి చేసిన సేవలు మరువలేనివని నియోజకవర్గ ప్రజల రక్షణ కై ఎల్లప్పుడూ నిలబడి అందరికీ అందుబాటులో ఉంటూ నిజమైన ప్రజా నాయకుడిగా నిలిచారని అన్నారు, ఈ సందర్భంగా హోమియోపతి కాలేజ్ ప్రిన్సిపల్ మాట్లాడుతూ కాలేరు యమునా బాయ్ ట్రస్ట్ ద్వారా గత కొన్ని సంవత్సరాలు గా కాలేరు జై నవీన్ చేస్తున్న సేవలు మర్చిపోలేనివని చికెన్ గునియా సమయములో సుమారు 30 వేల మందికి హోమియోపతి వైద్యశాల ద్వారా చికెన్ గునియా మెడిసిన్ ను ఏర్పాటు చేసిన ఘనత కాలేరు జై నవీన్ కె దక్కుతుందని అన్నారు కళాశాల మూడవ ఫ్లోర్లో కూడా విద్యార్థులకు అధ్యాపకులకు అవసరమైన క్లాస్ గదులలో ఇంకొక నాలుగు కూలర్స్ ఏర్పాటు చేయాలని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ లింగరాజు కోరారు ఈ సందర్భంగా జై నవీన్ కచ్చితంగా మూడు నాలుగు రోజులలో ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో సంజయ్ జైన్ నరేందర్ రాజు రమేష్ గౌడ్ అరున్ నాయక్ శంకర్ నాగేష్ పవన్ లాస్య అనిత ఐశ్వర్య శైలేష్ తదితరులు పాల్గొన్నారు

## బిజెపి బహిరంగ సభను విజయవంతం చేయండి



**రంగారెడ్డి జిల్లా ఎల్బీనగర్ (ప్రజా జ్యోతి) ప్రతినిధి :** ఈ నెల 10న సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో ప్రధాని నరేంద్ర మోడీ నిర్వహించనున్న మహాసభ విజయవంతం కోసం కొత్తపేట డివిజన్ బీజేపీ కార్యాలయంలో ముఖ్య సమావేశం జరిగింది. మాజీ కార్పొరేటర్ నాయకోటి పవన్ కుమార్, డివిజన్ అధ్యక్షుడు మంచి రాజేష్ కుమార్ సమక్షంలో జరిగిన ఈ సమావేశానికి మేడ్చల్ జిల్లా ప్రభారి, ఎల్బీనగర్ ఇన్‌చార్జ్ సామ రంగారెడ్డి హాజరై పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. సభకు ప్రజలను భారీగా తరలించడం, ఇంటింటి ప్రచారం, బైక్ ర్యాలీలు, కరపత్రాల పంపిణీ, సోషల్ మీడియా ప్రచారం చేపట్టాలని ఈ సందర్భంగా అన్నారు. సమావేశంలో పలువురు బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బండారి రాజిరెడ్డి సేవలు చిరస్మరణీయం,

బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు ఉప్పల్ పీ జే ఆర్



**ఉప్పల్, మే 8, ప్రజా జ్యోతి :** ఉప్పల్ నియోజకవర్గానికి దివంగత మాజీ ఎమ్మెల్యే బండారి రాజిరెడ్డి చేసిన సేవలను ప్రజలు ఎల్లప్పుడూ గుర్తుపెట్టుకుంటారని బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పూడూరి జితేందర్ రెడ్డి(ఉప్పల్ పీజేఆర్) పేర్కొన్నారు. శుక్రవారం ఉప్పల్ లోని గాంధీ బొమ్మ దగ్గర బండారి రాజిరెడ్డి ప్రథమ వర్ధంతి కార్యక్రమం పూడూరి జితేందర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో ముష్యం శ్రీనివాస్, అన్య బాలకృష్ణ, పిల్లి నాగరాజ్, చింతల నరసింహ రెడ్డి, పంగ మహిందర్ రెడ్డి, బూత్కూరి సాయి గౌడ్, కృష్ణమా చారి, జెట్టా కిషోర్, పంగా రాజేశ్వర్ రెడ్డి, రాజు లింగాయత్, సూరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, సురేష్ నేత, అల్వాల్ నాగరాజ్, సుక్క కిరణ్, బొమ్మగోని ప్రవీణ్ గౌడ్,చిలుగూరి శ్రీకాంత్, గుండె సాయిలు, ఎమ్మడి రాంరెడ్డి,మహిళలు శ్యామల, జీనత్, నస్రీన్ బేగం తదితరులు స్వర్గీయ బండారి రాజిరెడ్డి అభిమానులు, అనుచరులు పెద్ద ఎత్తున పాల్గొని ఆయన చిత్రపటానికి నివాళులు అర్పించారు.

## అభివృద్ధి పనులపై జోనల్ కమిషనర్ వికాస్ మహతోను కలిసిన లింగాల కిషోర్ గౌడ్




**రంగారెడ్డి జిల్లా ఎల్బీనగర్ (ప్రజా జ్యోతి) ప్రతినిధి:** కొత్తపేట డివిజన్‌లో అభివృద్ధి పనుల కోసం కాంగ్రెస్ నాయకులు జోనల్ కమిషనర్ వికాస్ మహతోను కలిసి వినతిపత్రం సమర్పించారు. కొత్తపేట డివిజన్ అధ్యక్షుడు లింగాల కిషోర్ గౌడ్ ఆధ్వర్యంలో శ్రీనివాస ఫంక్షన్ హాల్ నుంచి ఎస్సీ కాలనీ వరకు, అలాగే మహంకాళి ఆలయం--బురుజు మైసమ్మ గుడి లైన్ ప్రాంతాల్లో సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టాలని కోరారు. వారి వినతిని సానుకూలంగా స్వీకరించిన కమిషనర్ త్వరలోనే రోడ్డు పనులు పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మహమ్మద్ షరీఫ్, రజిని రావు, రానా సింగ్, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## చింటూ బర్త్‌డేకు రక్తదాన శిబిరం

– యువసేన ఆధ్వర్యంలో శిబిరం నిర్వహణ



**చేవెళ్ల, మే 8 (ప్రజా జ్యోతి):** రేగడిగనాపూర్ యువనేత రఘువీర్ రెడ్డి చింటూ జన్మదినాన్ని పురస్కరించుకుని టీఆర్‌వీఆర్ యువసేన ఆధ్వర్యంలో చేవెళ్లలోని పట్నం మహేందర్‌రెడ్డి జనరల్ ఆసుపత్రిలో గురువారం రక్తదాన శిబిరం నిర్వహించారు. గ్రామ యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ.. రక్తదానం ప్రాణదానంతో సమానమని, యువత సేవా కార్యక్రమాల్లో ముందుండడం అభినందనీయమన్నారు. జన్మదిన వేడుకలను ఆడంబరాలకు దూరంగా సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాలతో నిర్వహించడం ఆదర్శంగా నిలుస్తోందని పేర్కొన్నారు. అత్యవసర సమయాల్లో రక్తం ఎంతోమందికి ప్రాణాధారమవుతుందని తెలిపారు. యువనేత రఘువీర్ రెడ్డి చింటూ జన్మదినాన్ని సేవా కార్యక్రమాలతో నిర్వహించడం అభినందనీయమని పలువురు కొనియాడారు. కార్యక్రమంలో యువసేన సభ్యులు, అభిమానులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## కార్మికులు సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి: లేబర్ ఆఫీసర్ ప్రమీల



**యాచారం, మే 08 (ప్రజాజ్యోతి):** మండల పరిధిలోని మాల్ లో అంకిత స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో వివిధ రంగాలలో పనిచేసే కార్మికులకు లేబర్ కార్డుల ఆవశ్యకతపై అవగాహన సమావేశం నిర్వహించి లేబర్ కార్డులు అందజేశారు. లేబర్ ఆఫీసర్ ప్రమీల మాట్లాడారు. భవన నిర్మాణ కార్మికులు, డ్రైవర్లు, హమాలీలు ఇతర కూలీలు అంతా రిజిస్ట్రేషన్ చేసుకుని లేబర్ కార్డులు పొందాలని సూచించారు. 18 ఏళ్లు దాటి 60 ఏళ్ళు ఉన్న కార్మికులంతా లేబర్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. లేబర్ కార్డుల ద్వారా ప్రభుత్వ సంక్షేమ పథకాలతో పాటు ప్రమాద బీమా, ఆరోగ్య సంరక్షణ సదుపాయాలు ఉంటాయన్నారు. ఈ అవకాశాన్ని కార్మికులంతా సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో కోఆర్డినేటర్లు బ్రహ్మం శ్రావణి తదితరులు ఉన్నారు.

# శేఖర్ రెడ్డి నాయకత్వం మండల ప్రగతికి సోపానం







– సిడి తాండ సర్పంచ్ గబ్రు చౌహాన్

– నూతన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అధ్యక్షుడు శేఖర్ రెడ్డిని సన్మానించిన గబ్రు చౌహాన్

**కొత్తూర్ మే 08 (ప్రజా జ్యోతి):** అందరివాడు ఎల్లారం శేఖర్ రెడ్డి..శేఖర్ రెడ్డి అంటేనే అంకితభావానికి నిలువెత్తు రూపం..కార్యకర్తల ఆశల ప్రతిరూపం అని? సిడి తాండ సర్పంచ్ గబ్రు చౌహాన్ అన్నారు. కొత్తూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడుగా నూతనంగా ఎన్నికైన ఎల్లారం శేఖర్ రెడ్డిని సిడి తాండ సర్పంచ్ గబ్రు చౌహాన్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ..మండల అధ్యక్షునిగా బాధ్యతలు చేపట్టిన శేఖర్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ మండలంలో మరింత బలోపేతం అవుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ ప్రజల సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బాసు నాయక్, మాజీ సర్పంచ్ అంబటి ప్రభాకర్, ఉప సర్పంచ్ రవీందర్ నాయక్, నందిగామ మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు,వార్డు సభ్యుడు శ్రీను నాయక్,బుజ్జి శంకర్ నాయక్, పత్తి శ్రీను,నాగేష్ నాయక్,శాంతి శ్రీను నాయక్,తదితరులు పాల్గొన్నారు.

# కూకట్ పల్లి జోయాలుక్కాస్ లో ద వరల్డ్స్ ఫేవరెట్ బ్రిలియన్స్ డైమండ్ సరికొత్త జువెలరీ షో

– రూ.1 లక్ష కంటే ఎక్కువ కొనుగోలు చేస్తే బంగారు నానం మీ సొంతం

– మే 8 నుండి జూన్ 24 వరకు కొనసాగుతుంది... ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ జోయ్ అలుక్కాస్



**కూకట్ పల్లి, మే 08 (ప్రజా జ్యోతి) :** ద వరల్డ్స్ ఫేవరెట్ జ్యువెలర్, జోయాలుక్కాస్, మే 8 నుండి 24, 2026 వరకు కూకట్‌పల్లిలోని కెపిహెచ్‌బి మెయిన్ రోడ్‌లో ఉన్న తమ షోరూమ్‌లో 'బ్రిలియన్స్ డైమండ్ జ్యువెలరీ షో'తో తెలంగాణను అబ్బురపరచడానికి సిద్ధంగా ఉంది. ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఈ ప్రదర్శన డైమండ్ జ్యువెలరీలో నైపుణ్యం, సొగసు, ఆవిష్కరణల యొక్క మరపురాని వేడుకగా ఉంటుందని వాగ్దానం చేస్తుంది. పెళ్లి సెట్ల నుండి రోజువారీ మెరుపుల వరకు, ఈ ప్రదర్శనలో సాంప్రదాయ, ఆధునిక శైలి మేళవింపుతో కూడిన ఆభరణాలు ఉన్నాయి. ప్రతి డిజైన్ ఒక కళాఖండం, ఇది షో సమయంలో మాత్రమే అందుబాటులో ఉంటుంది. జోయాలుక్కాస్ గ్రూప్ ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ జోయ్ అలుక్కాస్ మాట్లాడుతూ 'బ్రిలియన్స్ డైమండ్ జ్యువెలరీ షో' అనేది వజ్రాల యొక్క శాశ్వత ఆకర్షణకు, జ్యువెలరీ డిజైన్‌లో పరిపూర్ణత పట్ల మాకున్న అభిరుచికి నిదర్శనం. కూకట్‌పల్లి మా హృదయాలలో ప్రత్యేక స్థానాన్ని కలిగి ఉంది, పండుగ సీజన్‌లో జరిగే ఈ ప్రదర్శన వినియోగదారులకు అందం, వ్యక్తిత్వం, అత్యుత్తమ నైపుణ్యాన్ని ప్రతిబింబించే డిజైన్‌లను కనుగొనడానికి ఒక ప్రత్యేకమైన అవకాశాన్ని అందిస్తుంది."
ఈ సందర్భంగా, వినియోగదారులు ఎగ్జిబిషన్ వ్యవధిలో రూ. 1 లక్ష, అంతకంటే ఎక్కువ విలువైన డైమండ్ జ్యువెలరీ కొనుగోలుపై ఉచిత బంగారు నాణేన్ని పొందుతారు. ఇది షాపింగ్ అనుభవానికి మరింత మెరుపును ఇస్తుంది. బ్రిలియన్స్ డైమండ్ జ్యువెలరీ షో' 2026 మే 24 వరకు జోయాలుక్కాస్ కూకట్‌పల్లి షోరూమ్‌లో ప్రత్యేకంగా నిర్వహించబడుతుంది. సందర్శకులు వజ్రాల యొక్క అద్భుతమైన ప్రపంచాన్ని అన్వేషించడానికి ఆహ్వానించబడ్డారు, ఇక్కడ ప్రతి ఆభరణం విలాసం, ప్రేమ, శాశ్వత మనోజ్ఞతను తెలియజేస్తుంది.

# మ్యూల్ అకౌంట్లకు చెక్ సైబర్ కేసుల దర్యాప్తులో బ్యాంకుల సహకారం ముఖ్యం

– సైబరాబాద్ సీపీ డాక్టర్ ఎం రమేష్





**శేరిలింగంపల్లి, మే 08 (ప్రజాజ్యోతి):** సైబరాబాద్ పోలీసు కమిషనరేట్ పరిధిలోని వివిధ బ్యాంకుల ప్రతినిధులతో శుక్రవారం సైబరాబాద్ సీపీ కార్యాలయ ఆడిటోరియంలోఈ రోజు ప్రత్యేక సమన్వయ సమావేశం నిర్వహించారు.సైబర్ నేరాలకు సంబంధించిన కేసుల్లో బ్యాంకులు,పోలీసుల మధ్య సమన్వయాన్ని బలోపేతం చేయడం ద్వారా దర్యాప్తును వేగవంతం చేయడం,ముఖ్యంగా మ్యూల్ అకౌంట్ల నియంత్రణ,ఖాతాల ఫ్రీజ్,డిఫ్రీజ్ ప్రక్రియలు,బాధితులకు నగదు వాపసు ఇవ్వడం మరియు డిజిటల్ మోసాల విచారణపై ఈ సమావేశంలో ప్రధానంగా చర్చించారు.ఈ సందర్భంగా సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డా. ఎం. రమేష్ మాట్లాడుతూ... ప్రస్తుత కాలంలో సైబర్ నేరాలు అత్యంత ప్రమాదకరమైన ముప్పుగా మారాయని తెలిపారు.ఆన్‌లైన్ స్కామ్‌లు, నకిలీ పెట్టుబడి పథకాలు, ప్రీ-లాంచ్ ఆఫర్లు,కాల్ సెంటర్ మోసాలు, క్రిప్టో కరెన్సీ స్కామ్‌లు తదితరాల ద్వారా ప్రజలు భారీ మొత్తంలో డబ్బును కోల్పోతున్నారని అన్నారు. చాలామంది తమ జీవితకాల పొదుపులను కోల్పోయి తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. సైబరాబాద్ పరిధిలో 2025 సంవత్సరంలో సైబర్ మోసాల కారణంగా ప్రజలు రూ.438 కోట్లను కోల్పోగా, 2026 సంవత్సరంలో ఇప్పటివరకు రూ.104 కోట్లను కోల్పోయినట్లు వెల్లడించారు.సోషల్ మీడియా ద్వారా అవగాహన పెరుగుతున్నప్పటికీ,మరింత అప్రమత్తత మరియు పటిష్టమైన నివారణ చర్యలు అవసరమని ఆయన స్పష్టం చేశారు.బ్యాంకింగ్ డేటా భద్రత,మ్యూల్ అకౌంట్ల నియంత్రణ, దర్యాప్తులకు బ్యాంకుల నుంచి సకాలంలో సహకారం ఎంతో ముఖ్యమని తెలిపారు.
ఫిర్యాదులపై త్వరితగతిన స్పందించడానికి ప్రతి బ్యాంకులో ప్రత్యేకమైన,కేంద్రీకృత 'సైబర్ సెల్స్' ఏర్పాటు చేయాలని సీపీ కోరారు.ప్రజలు కూడా పెట్టుబడులు పెట్టే ముందు వాస్తవాలను సరిచూసుకోవాలని, అనుమానాస్పద కార్యకలాపాలపై వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని,నేరగాళ్లకు సహకరించవద్దని విజ్ఞప్తి చేశారు.దర్యాప్తులో
ఎదురవుతున్న సవాళ్ల గురించి సైబర్ క్రైమ్ డీసీపీ టి.సాయి మనోహర్ మాట్లాడుతూ... బ్యాంకుల నుండి ఖాతా వివరాలు, కేవైసీ పత్రాలు,ఫ్రీజ్ కన్ఫర్మేషన్లు అందడంలో జరుగుతున్న ఆలస్యం వల్ల నిందితులను పట్టుకోవడం కష్టమవుతోందని తెలిపారు. మ్యూల్ అకౌంట్లను నియంత్రించడం ద్వారా నేరాలను అదుపు చేయవచ్చని,ఒకసారి ఖాతాను ఫ్రీజ్ చేసిన తర్వాత ఎలాంటి డెబిట్ లావాదేవీలు జరగకుండా చూడాలని బ్యాంకర్లకు సూచించారు.ఖాతాల ఫ్రీజ్,డిఫ్రీజ్ ప్రక్రియల్లో జరుగుతున్న ఆలస్యంపై కూడా చర్చించారు.
సీఎస్‌బీ ఎస్పీ సాయి ఎన్‌సీఆర్‌బీ డాటాను విశ్లేషిస్తూ,ప్రతి బ్యాంకులో అప్‌డేట్ చేయబడిన నోడల్ ఆఫీసర్ వివరాలతో కూడిన సైబర్ క్రైమ్ రెస్పాన్స్ డెస్క్ ఏర్పాటు చేయాలని సూచించారు. దీనివల్ల కమ్యూనికేషన్ వేగవంతం కావడమే కాకుండా, కష్టమర్ల సొమ్మును కాపాడవచ్చునని తెలిపారు.బ్యాంక్ సిబ్బందికి సైబర్ నేరాల ప్రక్రియలపై శిక్షణ ఇవ్వాలని మరియు కార్పొరేట్ ఖాతాలకు సంబంధించిన రిలేషన్ షిప్ మేనేజర్ల వివరాలను పంచుకోవాలని అధికారులకు సూచించారు.ఈ సమావేశంలో సైబరాబాద్ సీపీ డా. ఎం. రమేష్, కుత్బుల్లాపూర్ డీసీపీ కోటి రెడ్డి, క్రైమ్స్ డీసీపీ ఏ. ముత్యం రెడ్డి, సైబర్ క్రైమ్స్ డీసీపీ టి. సాయి మనోహర్, సీఎస్‌బీ ఎస్పీ సాయి, హెచ్‌డీఎఫ్‌సీ, బ్యాంక్ ఆఫ్ బరోడా, యాక్సిస్ బ్యాంక్, ఎస్‌బీఐ, ఐసీఐసీఐ, బ్యాంక్ ఆఫ్ ఇండియా, తెలంగాణ గ్రామీణ బ్యాంక్, హెచ్‌డీబీ ఫైనాన్షియల్ సర్వీసెస్, కోటక్ మహీంద్రా బ్యాంక్ వంటి వివిధ బ్యాంకుల ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఫోన్ ధరలకు కళ్లెం.. క్వాల్‌కామ్ నయా చిప్‌సెట్లు




**న్యూఢిల్లీ :** టెక్నాలజీ దిగ్గజం క్వాల్‌కామ్.. మధ్య శ్రేణి ప్రీమియం, దిగువ శ్రేణిలో మొబైల్ ఫోన్ల కోసం కొత్త తరం చిప్‌సెట్లను తీసుకొచ్చింది. పెరుగుతున్న ఫోన్ల ధరలపై ఆందోళనల నేపథ్యంలో ఈ నయా చిప్‌లు ప్రాధాన్యాన్ని సంతరించుకున్నాయి. కాగా, స్నాప్‌డ్రాగన్ 6 జెన్ 5, స్నాప్‌డ్రాగన్ 4 జెన్ 5 చిప్‌సెట్లు.. బ్యాటరీ లైఫ్‌ను పెంచుతాయని, మొబైల్ పనితీరును మెరుగుపరుస్తాయని, అడ్వాన్స్ కనెక్టివిటీకి మద్దతిస్తాయని క్వాల్‌కామ్ టెక్నాలజీస్ సీనియర్ ఉపాధ్యక్షుడు క్రిస్ పాట్రిక్ తెలిపారు. 'చిప్‌ల సరఫరా పరిమితమైంది. డివైజ్‌ల విలువ పెరిగిపోతున్నది. ఈ తరుణంలో యూజర్ల అవసరాలకు తగ్గట్టుగా అందుబాటు ధరల్లో ఏఐ వినియోగానికి సరిపడే చిప్‌సెట్లను మొబైల్ తయారీ కంపెనీల కోసం ఆవిష్కరించాం' అని ఈ సందర్భంగా తెలిపారు. కెమెరా, గేమింగ్ ఎక్స్‌పీరియన్స్ మొదలగునవి బాగుంటాయన్నారు. మొత్తానికి చైనా స్మార్ట్‌ఫోన్ల తయారీదారులు ఒప్పో, రియల్‌మీ, షియామీ తదితర సంస్థలతో క్వాల్‌కామ్ ఒప్పందాలు కుదుర్చుకున్న నేపథ్యంలో ఈ ఆధునిక చిప్‌లతో కొత్త మాడళ్ల రేట్లు తగ్గొచ్చు అంటున్నారు.

## కోడంగల్ ను దేశానికి దిక్సూచిగా మారుస్తాం

-మొదటిపేజీ తరువాయి

పనిచేస్తున్నారు . రైతు రుణమాఫీ, సన్న బియ్యం, రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు, ఫీజు రీఎంబర్స్ మెంట్ఇ లా ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు చేస్తున్నామని
పేదల విద్య, వైద్యం కోసం ఎన్నో కార్యక్రమాలు చేస్తున్నాం
ఒకప్పుడు కొడంగల్ లో విద్య కోసం పక్కన ఉన్న తాండూరు , వికారాబాద్ , పరిగి వెళ్లేవారని
కొడంగల్ నుంచి అనేక మంది వలసలు పోయేవారని ఇప్పుడు ఆ పరిస్థితి లేదని అన్ని రంగాల్లో అభివృద్ధి పరుస్తున్నామని పరిచామని
కొడంగల్ రాష్ట్రంలోనే ఎత్తైన ప్రాంతం.. నీళ్లు వచ్చే అవకాశం లేకపోయిందని
వడ్లు పండించే పరిస్థితి లేదు.. కందులు తప్ప ఏమీ పండలేదు..
ఇందిరమ్మ ఇళ్లు కూడా కట్టుకోలేని అమాయకత్వం కొడంగల్ ప్రజలదని
ఈ రోజు ప్రతి తండా కు, గ్రామపంచాయతీకి రోడ్డు నిర్మించుకున్నాం
కార్యకర్తలు, నాయకుల కష్టంతోనే నేను ఈ స్థాయికి వచ్చానని నారాయణపేట, కొడంగల్ ఎత్తిపోతల పథకాన్ని ఏడాదిన్నర లోపు పూర్తి చేసి కృష్ణా నది జలాలు తీసుకువస్తామని
కొడంగల్ భూములు కృష్ణా జలాలతో తడుపుతామన్నారు .
నారాయణపేట, కొడంగల్ ఎత్తిపోతల పథకం భూసేకరణ బాధ్యత మంత్రి శ్రీహరికి అప్పగిస్తే నెలలోపే పూర్తి చేశారన్నారు
ఎత్తిపోతల పథకానికి ఈ నాడు ఏ అడ్డంకులు లేవు ఎప్పుడంటే అప్పుడు నిధులు మంజూరు చేస్తానని
వికారాబాద్ రైల్వే లైన్ తొంభై శాతం పూర్తైందని
సిమెంట్ పరిశ్రమ వచ్చే ఆరు నెలల్లో నిర్మాణం జరుగుతుందని స్థానికంగా ఉద్యోగ, ఉపాది అవకాశాలు మెరుగు అవుతాయని
మెడికల్, ఇంజనీరింగ్, ఎటీసీ సెంటర్ , నర్సింగ్ కాలేజ్, పాలిటెక్నిక్, సైనిక్ స్కూల్ ఇలా అన్ని విద్యా సంస్థలు కొడంగల్ లో ఏర్పాటు అవుతున్నాయన్నారు .
యేడాదిన్నర లో ఎడ్యూకేషన్ హబ్ పనులు పూర్తి అవుతాయని
రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులు చదువు కోసం కొడంగల్ కు వచ్చేలా చేస్తున్నామన్నారు
కొడంగల్ కార్యకర్తల ఆశీర్వాధంతో ముఖ్యమంత్రి పదవి వచ్చిందని .
దేశానికి ఆదర్శంగా కొడంగల్ ను తీర్చిదిద్దు తామని
2300 ఎకరాల్లో ఇండస్ట్రియల్ పార్క్ ను లగచర్ల దగ్గర ఏర్పాటు చేసుకుంటున్నాంమని
ఎయిర్ పోర్టు నుంచి భోగి వరకు 300 ఫీట్ల వెడల్పు రోడ్డును పెద్ద రోడ్డు నిర్మిస్తున్నామని
రాజకీయాలకు అతీతంగా కలిసికట్టుగా పనిచేయాలని
చిన్న చిన్న సమస్యలను పక్కన పెట్టాలన్నారు
దౌల్తాబాద్ లో వెంకటేశ్వర స్వామి , కోస్గిలో వేణుగోపాల స్వామి దేవాలయలను నిర్మించుకుంటున్నామని
దేశంలోని గొప్ప పరిశ్రమలు కొడంగల్ కు వస్తున్నాయన్నారు
2009 లో మీరు నాటిన మొక్క ఇప్పుడు చెట్టుగా మారిందని ఈచెట్టు ను మీరు కాపాడు కోవాల్సిన అవసరం మీకు ఎంతైనా ఉందని
2027 డిసెంబర్ లోగా కొడంగల్ లోని అన్ని అభివృద్ధి పనులు పూర్తి చేయాల్సిందేని ఈ సభాముఖంగా తెలియజేస్తున్నానని తెలిపారు.
సర్పంచ్ లు ఏ పార్టీ నుంచి గెలిచినా గ్రామాల్లో మాత్రం అభివృద్ధి పనులు చేసుకోవాలని సూచించారు బంగారు కోడంగల్ ను బంగారు కోడంగల్ గా రూపు దిద్దుతామని తెలిపారు. అంతకుముందు మంత్రులు వాకిటి శ్రీహరి దామోదర రాజనర్సింహ మాట్లాడుతూ శ్రీ మహాలక్ష్మి పద్మావతి సమేత వెంకటేశ్వర స్వామి పునర్నిర్మాణ ఆలయానికి భూమి పూజలో పాల్గొనడం పూర్వజన్మ సుకృతమని తమ పైన రాష్ట్ర ప్రజల పైన ఆ వెంకటేశ్వర స్వామి ఆశీస్సులు ఉండాలని దేవుడిని ప్రార్థిస్తున్నామని తెలంగాణ రాష్ట్రం ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన రాష్ట్రంలోని ప్రధాన ఆలయాలల్లో భద్రాచలం, వేములవాడ , సమ్మక్క సారలమ్మ, యాదగిరిగుట్ట తదితర ఆలయాల తో పాటు కొడంగల్ లోని ఆలయాలను అభివృద్ధి పరచడం చాలా సంతోషదాయకమని ముఖ్యమంత్రి ధార్మిక చింతనతో ఆలయాలను అభివృద్ధి పరుస్తున్నారని అందుకనే తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉందని ఆ భగవంతుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా అభివృద్ధి పనులను చేయించుకుంటున్నారని కొనియాడారు . కార్యక్రమంలో ఎమ్మెల్యేలు మనోహర్ రెడ్డి , రామ్మోహన్ రెడ్డి, సీఎంఓ ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీనివాసరాజు ముఖ్య కార్యదర్శి శ్రీమతి శైలజ రామయ్య ర్, జిల్లా కలెక్టర్ దీపక్ తివారి నారాయణపేట వికారాబాద్ జిల్లా గ్రంథాలయ చైర్మన్లు రాజేష్ రెడ్డి వార్ల విజయకుమార్ కోడంగల్ మున్సిపల్ చైర్మన్ ప్రశాంత్ గుప్తా, తదితర జిల్లా అధికారులు, కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష కార్యదర్శులు పలువురు చైర్మన్లు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## కరీంనగర్ ఘటనపై డీజీపీకి బీఆర్ఎస్ నేతల ఫిర్యాదు

**హైదరాబాద్ :** రాష్ట్ర డీజీపీ సీవీ ఆనంద్‌ను బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు కలిశారు.ఈ సందర్భంగా రాష్ట్రంలో శాంతిభద్రతల సమస్యలపై డీజీపీకి బీఆర్ఎస్ నేతలు ఫిర్యాదు చేశారు. కరీంనగర్‌లో గురువారం మాజీ మంత్రి గంగుల కమలాకర్ క్యాంప్ కార్యాలయంతో పాటు ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి వాహనంపై బీజేపీ కార్యకర్తలు దాడి చేసిన విషయం తెలిసిందే..ఈ అంశంపై డీజీపీకి బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలు ఫిర్యాదు చేశారు. బీఆర్ఎస్ నేతలపై దాడులను అరికట్టాలని, శాంతిభద్రతలను కాపాడాలని ఫిర్యాదులో పేర్కొన్నారు.బండి సంజయ్,ముఖ్యమంత్రి చీకటి ఒప్పందాలు, వ్యాపారాలు అందరికి తెలుసని ఎమ్మెల్యే వివేకానంద గౌడ్ వ్యాఖ్యలు చేశారు. బండి సంజయ్‌కు అహకారం పెరిగిందన్నారు. 'మీ భాషపై మీ భాషలో చెబితే దాడులు చేస్తారా. కౌశిక్ రెడ్డి ఏమి తప్పు మాట్లాడారో చెప్పాలి. వచ్చేది మా ప్రభుత్వం. అప్పుడు బండి సంజయ్ గుజరాత్ వెళ్లి దాక్కోవాలి.అన్ని ఆధారాలను డీజీపీకి ఇచ్చాం. రాబోయే రోజుల్లో తగిన గుణపాఠం చెబుతాం అని వివేకానంద గౌడ్ హెచ్చరించారు. శాంతిభద్రతలు దిగజారిపోయాయి పల్లా రాజేశ్వర్ రెడ్డి.తెలంగాణ రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా దిగజారిపోయాయని ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి అన్నారు. వెనుకబడిన రాష్ట్రాలలో ఏ విధంగా ఉన్నదో అదే తెలంగాణలో ఉందన్నారు.నచ్చని రాజకీయ పార్టీల నేతల కార్యాలయాలు, ఇళ్లపై దాడులు చేస్తున్నారని మండిపడ్డారు. కరీంనగర్‌లో పోలీసుల చేతగానితనాన్ని డీజీపీకి వివరించినట్లు తెలిపారు.కౌశిక్ రెడ్డిని చంపాలని వచ్చారన్నారు. బండి సంజయ్ రెచ్చగొడితేనే కార్యకర్తలు వచ్చారని ఆయనపై కేసు నమోదు చేయాలని పల్లా రాజేశ్వర్ రెడ్డి డిమాండ్ చేశారు.

## రిటైర్డ్ డీజీ సతీమణి తనూజ హత్య కేసు

### సంచలన విషయాలు వెల్లడించిన సీపీ సజ్జనార్

**హైదరాబాద్ :** జూబ్లీహిల్స్‌లోని ప్రశాసన్ నగర్‌లో రిటైర్డ్ డీజీ వినయ్ రంజన్ రాయ్ సతీమణి తనూజ హత్యకు గురయ్యారు. ఈ హత్యకు సంబంధించిన వివరాలపై హైదరాబాద్ నగర పోలీసు కమిషనర్ వీసీ సజ్జనార్ మీడియాతో మాట్లాడారు. రిటైర్డ్ డీజీ సతీమణి తనూజ హత్య గావింపబడిందని తమకు మొదటగా సమాచారం వచ్చిందని తెలిపారు. రిటైర్డ్ డీజీ భార్య తనూజను గురువారం రాత్రి రెండు గంటలకు దుండగులు హత్య చేశారని చెప్పుకొచ్చారు. నేపాలి గ్యాంగ్ పనిగా ప్రాథమికంగా తాము ఒక అంచనాకు వచ్చామని అన్నారు. కొన్ని క్లూస్ లభించాయని..ఆ క్లూస్ ఆధారంగా ఈ కేసు దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు. నేపాలి పనివాళ్లపై అందరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పనిమనిషి కల్పన ఈ హత్య చేసిందినేపాలి పని మనుషులు ఇంట్లో ఎవరూ లేనప్పుడు నేరాలకు పాల్పడుతున్నారని సీపీ సజ్జనార్ చెప్పుకొచ్చారు. గురువారం రాత్రి రిటైర్డ్ డీజీ ఇంట్లో ఎవరు లేనప్పుడు పనిమనిషి కల్పన అనే మహిళ మరికొందరితో కలిసి ఈ క్రైమ్ చేసిందని తెలిపారు. నిందితులు వెనుకాల గేటు నుంచి ఇంట్లోకి ప్రవేశించారని పేర్కొన్నారు. ఈ ఘటన సమయంలో పిల్లలు ఇద్దరు పై ఫ్లోర్‌లో ఉన్నారని..తనూజ గ్రౌండ్ ఫ్లోర్‌లో ఉన్నారని వెల్లడించారు.ఇంట్లో ఉన్న పనిమనిషి కల్పనాతో బయట వ్యక్తులు కాంటాక్ట్ పెట్టుకొని ఈ క్రైమ్ చేశారని చెప్పారు. ప్రజలు భయాందోళనకు గురికావొద్దని.. నిందితులను త్వరలో పట్టుకుంటామని తెలిపారు.

# చిట్టీల ముసుగులో కోట్ల దందా..!

### – "బిజినెస్ డెవలప్‌మెంట్" పేరుతో అమాయకులకు టోకరా
### – అల్వాల్‌లో శ్రీ శంకర ఫౌండేషన్‌పై తీవ్ర ఆరోపణలు

**అల్వాల్, మే 8: (ప్రజా జ్యోతి):** అల్వాల్లో భారతి నగర్ కాలనీలో అధిక లాభాలు వస్తాయని నమ్మించి, "చిట్టీలు", "బిజినెస్ డెవలప్‌మెంట్ స్కీమ్స్", "ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్స్" పేర్లతో ప్రజల నుంచి కోట్ల రూపాయలు వసూలు చేసి మోసం చేసిన ఘటన అల్వాల్ ప్రాంతంలో కలకలం రేపుతోంది. స్థానికంగా కార్యకలాపాలు నిర్వహిస్తున్న "శ్రీ శంకర ఫౌండేషన్" పేరుతో పలువురి నుంచి భారీ మొత్తంలో డబ్బులు సేకరించి, అనంతరం డబ్బులు తిరిగి ఇవ్వకుండా తప్పించుకుంటున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఈ వ్యవహారంలో ఫౌండర్ సుధారాణి కీలక పాత్ర పోషించారంటూ బాధితులు ఆరోపిస్తున్నారు. ప్రారంభంలో చిన్న మొత్తాల చిట్టీలు నిర్వహిస్తూ ప్రజల్లో నమ్మకం పెంచుకున్న నిర్వాహకులు, తరువాత "బిజినెస్ డెవలప్‌మెంట్" పేరిట పెట్టుబడులు పెడితే భారీ లాభాలు వస్తాయని ప్రచారం చేసినట్లు సమాచారం. ముఖ్యంగా మహిళలు, ఉద్యోగులు, రిటైర్డ్ సిబ్బంది, చిన్న వ్యాపారులు, స్వయం సహాయక సంఘాల సభ్యులను లక్ష్యంగా చేసుకుని డబ్బులు సేకరించినట్లు తెలుస్తోంది.

బాధితుల కథనాల ప్రకారం మొదట నెల నెలా చెల్లింపులు సమయానికి చేస్తూ విశ్వాసం కల్పించారని, కొంతమందికి వడ్డీతో కూడిన రాబడులు ఇచ్చి మరింత మంది పెట్టుబడిదారులను ఆకర్షించారని చెబుతున్నారు. "ఇంకా పెట్టుబడి పెడితే డబుల్ అవుతుంది", "కొత్త బిజినెస్ ప్రాజెక్టులు వస్తున్నాయి", "ఫౌండేషన్ విస్తరిస్తోంది" అంటూ నమ్మబలికిన తర్వాత లక్షల రూపాయల చొప్పున వసూళ్లు చేసినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.
అయితే కొద్ది నెలలుగా చెల్లింపులు ఆగిపోవడంతో అనుమానం వచ్చిన బాధితులు కార్యాలయానికి వెళ్లగా తాగురయ్యారుళాలు వేసి ఉండటంతో షాక్‌కు . ఫోన్ కాల్స్‌కు స్పందించకపోవడం, కార్యాలయ సిబ్బంది అందుబాటులో లేకపోవడం, డబ్బులు అడిగితే బెదిరింపులకు పాల్పడుతున్నారనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి.





ఈ మోసంలో ఐదు కోట్ల రూపాయలకు పైగా అక్రమాలు జరిగి ఉండొచ్చని బాధితులు చెబుతున్నారు. పలువురు తమ జీవితకాల పొదుపులు, బంగారం అమ్మి వచ్చిన డబ్బులు, అప్పులు తీసుకుని పెట్టుబడులు పెట్టినట్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొందరు కుటుంబ సభ్యులకు తెలియకుండా పెట్టుబడులు పెట్టి ఇప్పుడు తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో కూరుకుపోయినట్లు చెబుతున్నారు.
బాధితులు పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదులు చేయడానికి సిద్ధమవుతున్నారు. ఈ వ్యవహారంపై సమగ్ర దర్యాప్తు చేపట్టి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. అక్రమ చిట్టీ వ్యాపారాలు, రిజిస్ట్రేషన్ లేకుండా నడుస్తున్న ఫైనాన్స్ సంస్థలపై అధికారులు పర్యవేక్షణ పెంచాలని స్థానికులు కోరుతున్నారు.
ఇటీవలి కాలంలో నగర పరిసర ప్రాంతాల్లో "చిట్టీలు", "డబుల్ మనీ స్కీమ్స్", "బిజినెస్ పార్ట్‌నర్‌షిప్‌లు" పేర్లతో అమాయకులను మోసం చేసే ఘటనలు పెరుగుతున్నాయని, ప్రజలు ఇలాంటి సంస్థల విషయంలో అప్రమత్తంగా ఉండాలని ఆర్థిక నిపుణులు సూచిస్తున్నారు. రిజిస్ట్రేషన్, ప్రభుత్వ అనుమతులు, చట్టబద్ధ పత్రాలు లేకుండా డబ్బులు పెట్టొద్దని హెచ్చరిస్తున్నారు.
ఈ ఘటన అల్వాల్ ప్రాంతంలో తీవ్ర చర్చనీయాంశంగా మారగా, మోసపోయిన బాధితులు న్యాయం కోసం ఎదురుచూస్తున్నారు.

## బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలి

### వరంగల్ సీపీ సన్ ప్రీత్ సింగ్,

**వరంగల్ :** ఉద్యోగంలో స్థాయి పెరిగిన కొద్దీ బాధ్యతలు కూడా పెరుగుతాయని, ప్రజలకు మరింత సమర్థవంతమైన సేవలు అందించే దిశగా అధికారులు కృషి చేయాలని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్, ఐపీఎస్ గారు సూచించారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఇటీవల ఏఎస్సై స్థాయి నుంచి సబ్ ఇన్‌స్పెక్టర్ లుగా పదోన్నతి పొందిన 25 మంది అధికారులు శుక్రవారం పోలీస్ కమిషనర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు. అనంతరం పోలీస్ కమిషనర్ చేతుల మీదుగా పదోన్నతి పొందిన ఎస్.ఐ భుజాలపై నక్షత్ర చిన్నహాలను అలంకరించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ, పదోన్నతులు కేవలం హోదా పెరుగుదల మాత్రమే కాకుండా ప్రజల పట్ల మరింత బాధ్యతతో పనిచేసే అవకాశం అని పేర్కొన్నారు. ప్రజల సమస్యలను సానుభూతితో వినడం, చట్టపరంగా వేగవంతమైన చర్యలు తీసుకోవడం, పోలీస్ శాఖ ప్రతిష్టను పెంచే విధంగా విధులు నిర్వర్తించాలని సూచించారు. ప్రజలకు అందుబాటులో ఉండే పోలీసింగ్ విధానాన్ని అవలంబిస్తూ, బాధితులకు తక్షణ సహాయం అందించాలన్నారు. కమిషనరేట్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణలో ప్రతి అధికారి కీలక పాత్ర పోషించాలని, విధుల్లో క్రమశిక్షణ, నిజాయితీ, నిబద్ధతతో పనిచేయాలని ఆయన సూచించారు.నూతనంగా పదోన్నతి పొందిన అధికారులు తమపై ఉన్న నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సీపీ తెలిపారు

## మల్లారెడ్డి విశ్వవిద్యాపీఠ్‌లో ఏఐ ఆధారిత కోర్సులు

**కుత్బుల్లాపూర్ :** విద్యార్థుల భవిష్యత్తు కోసం ంఎ ఆధారిత కోర్సులను ప్రవేశపెట్టేందుకు మల్లారెడ్డి విశ్వ విద్యాపీఠ్ కృషి చేస్తోందని అన్నారు మల్లారెడ్డి విశ్వ విద్యాపీఠ్ చైర్మెన్ డా భద్రారెడ్డి. ఈ సందర్భంగా సూరారం,మల్లారెడ్డి విశ్వ విద్యాపీఠ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ సౌత్ ఇండియాలోనే మొట్టమొదటి సారిగా ంఎ టెక్నాలజీ తో కూడిన విద్యను అందుబాటు లోకి తెచ్చామని తెలిపారు. వైస్ ఛాన్సలర్ ప్రీతి రెడ్డి మాట్లాడుతూ?ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్(ంఎ) లో అగ్రగామి సంస్థ అయిన ఇఖీూా ంఎ ఎఎఆజం తో కలసి ప్రత్యేక కోర్సులను రూపొందించాని,ఈ ప్రోగ్రామ్ ద్వారా విద్యార్థులు థియరీ మాత్రమే కాకుండా ంఎ టూల్స్ ను ఎలా వాడాలి,గ్లోబల్ మార్కెట్ లో ఎలాంటి కంటెంటు రూపొందించాలి అనే విషయాలపై పూర్తి స్థాయిలో శిక్షణ పొందుతారని తెలిపారు. ఇంటర్ పూర్తి చేసిన ప్రతి ఒక్కరు ఈ కోర్సుకు అర్హులని,ంఎ పై ఆసక్తి గల వారు ఈ కోర్సుల ద్వారా మంచి అవకాశాలను పొందవచ్చు అని తెలిపారు.

## స్వీయ గణన నమోదులో భాగస్వామ్యులు కావాలి

**ఈ నెల 10 వ తేదీతో ముగియనున్న స్వీయ గణన గడువు**

**జిల్లా కలెక్టర్, ప్రిన్సిపల్ సెన్సస్ ఆఫీసర్ గరిమ అగ్రవాల్**




**రాజన్న సిరిసిల్ల :** జన గణన 2027 లో భాగంగా స్వీయ గణన నమోదులో భాగస్వామ్యులు కావాలని, ఈ నెల 10 వ తేదీతో స్వీయ గణన నమోదు గడువు ముగియనుందని జిల్లా కలెక్టర్, ప్రిన్సిపల్ సెన్సస్ ఆఫీసర్ గరిమ అగ్రవాల్ కోరారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ శుక్రవారం ప్రకటన జారీ చేశారు. స్వీయ గణన కోసం వెబ్ సైట్ ద్వారా లాగిన్ కావాలని సూచించారు.ఈ మొత్తం ప్రక్రియకు కేవలం 5 నిమిషాల సమయం పడుతుందని, వెబ్ సైట్ పూర్తి స్థాయిలో సురక్షితమని స్పష్టం చేశారు. ప్రజల సమాచారం పూర్తిభద్రం గా ఉంటుందని వెల్లడించారు. 34 ప్రశ్నలకు సరైన సమాచారం నమోదు చేసి ప్రక్రియ పూర్తి చేయాలని తెలిపారు. అన్ని శాఖల అధికారులు, జిల్లాలోని ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ- ప్రైవేట్ ఉద్యోగులు వారి మొబైల్ ఫోన్ల ద్వారా స్వీయ గణన చేసుకుని ప్రక్రియను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్, ప్రిన్సిపల్ సెన్సస్ ఆఫీసర్ గరిమ అగ్రవాల్ కోరారు.జనగణనకు సంబంధించి ఏమైనా సందేహాలు ఉంటే హెల్ప్ లైన్ నెంబర్ 1855 కు సంప్రదించాలని, ఈ నంబర్ 24లీ 7 అందుబాటులో ఉంటుందని పేర్కొన్నారు.

## మండల కేంద్రంలో వడ్డే వీధిలో తిష్ట వేసిన సమస్యలు

**కాలువలను సైతం శుభ్రపరచని అధికారులు.**

**ఆరోగ్యంతో ఆస్పత్రులు చుట్టూ తిరుగుతున్న వీధి ప్రజలు.**





**మద్దికేర :** మండల కేంద్రమైన మద్దికేరలోని వడ్డే వీధిలో అధికారులు సమస్యలను పరిష్కరించకపోవడంతో సమస్యల న్నీ తిష్ట వేసినట్లు మండల అధ్యక్షుడు శంకర్ బాబు,జిల్లా కార్యవర్గ సభ్యులు డాక్టర్ రామ్మోహన్,శ్రీనివాసులు లు తెలియజేశారు. ఈ సందర్భంగా శుక్రవారం రోజున వడ్డే వీధిలో పర్యటించి వీధిలో గల సమస్యలను గ్రామ ప్రజల ద్వారా అడిగి తెలుసుకున్నారు.వడ్డే వీధిలో గల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల (డిపిఈపి) వద్ద కాలువలో పేరుకుపోయిన ప్లాస్టిక్ వ్యర్థాలను, చెత్తను వారు పరిశీలించారు. కాలువలో నిలిచిపోయిన వ్యర్థాల వలన దోమలు పెరిగే ప్రజలు అనారోగ్యం పాలవుతున్నారని వారు తెలియజేశారు. చాలామంది వీధి ప్రజలు ఆసుపత్రుల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారని ప్రజలు తెలియజేశారు. ప్రజల ఆరోగ్యం పై నిర్లక్ష్యం వహిస్తున్న అధికారులపై తగిన చర్యలు తీసుకోవా లని వీధి ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారుల స్పందించి కాలువలను శుభ్రపరిచి వీధి ప్రజల సమస్యలను పరిష్కరించాలని బిజెపి నాయకులు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో ఎక్స్ ఆర్మీ ఉద్యోగి గోపాల్, వీరుపాపురం సురేష్,బండి రాముడు, కైలాస్,ఎర్రి స్వామి, బాలకృష్ణ,వీధి ప్రజలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

**రోజుకు రూ.45 ఆదా చేస్తే చాలు.. మెచ్యూరిటీకి రూ.25 లక్షలు మీ సొంతం..**

మీరు తక్కువ మొత్తంపై గణనీయమైన రాబడిని కోరుకుంటే, మీ కోసం ూ×జ వద్ద ఒక గొప్ప పథకం ఉంది. ఈ పథకం జీవిత బీమా కవర్‌తో పాటు పెద్ద మొత్తంలో హామీ మొత్తాన్ని అందిస్తుంది. దీని ప్రకారం, ప్రతిరోజూ 45 రూపాయలు ఆదా చేయడం లక్షలాది రూపాయలను కూడబెట్టవచ్చు. ఇది జీవిత బీమా ప్రయోజనాలను కూడా అందిస్తుంది. ఈ పథకాన్ని న్యూ జీవన్ ఆనంద్ పాలసీ అని పిలుస్తారు. ఇది పొదుపు, బీమా రెండింటి ప్రయోజనాలను అందించే ఒక రకమైన ఎండోమెంట్ ప్లాన్. ప్రవేశపెట్టిన అత్యంత ప్రజాదరణ పొందిన ప్లాన్‌లలో 'న్యూ జీవన్ ఆనంద్' ఒకటి. కేవలం రోజుకు 45 రూపాయలు ఆదా చేయడం ద్వారా 25 లక్షల రూపాయల వరకు ప్రయోజనం పొందే అవకాశం ఈ పాలసీ కల్పిస్తోంది. ఈ పాలసీ కేవలం పొదుపు పథకం మాత్రమే కాదు, ఇది పెట్టుబడి మరియు రక్షణ కలయిక. రోజువారీ రూ.45 డిపాజిట్‌తో.. మెచ్యూరిటీ సమయంలో ఒక ఫండ్‌ను ఏర్పాటు చేసి, కుటుంబానికి భీమా కవరేజీని అందించే ఈ పథకానికి నెలకు సుమారుగా రూ.1,300-1,400 (రోజుకు సుమారు రూ.45) పెట్టుబడి పెట్టవలసి ఉంటుంది.




# చరిత్రను ప్రశ్నిస్తున్న సంజయ్ దత్..

## ‘ఆఖ్రీ సవాల్’ ట్రైలర్ విడుదల!

బాలీవుడ్ స్టార్ సంజయ్ దత్ ప్రధాన పాత్రలో నటించిన ‘ఆఖ్రీ సవాల్’ మూవీ ట్రైలర్ తాజాగా విడుదలైంది. నేషనల్ అవార్డ్ విన్నింగ్ డైరెక్టర్ అభిజీత్ మోహన్ వారంగ్ దర్శకత్వం వహించిన ఈ చిత్రం, భారతదేశ చరిత్రలోని వివాదాస్పదా అంశాలపై రాబోతున్నట్లు తెలుస్తుంది. ఈ ట్రైలర్ చూస్తుంటే.. మహాత్మా గాంధీ హత్య వెనుక ఆరోపణలు, బాబ్రీ మసీదు కూల్చివేత, మరియు దేశంలో విధించిన ఎమర్జెన్సీ వంటి కీలక చారిత్రక ఘట్టాలను ఈ సినిమాలో ప్రశ్నించినట్లు ట్రైలర్ ద్వారా తెలుస్తోంది. ప్రొఫెసర్ గోపాల్ నద్కర్ణిగా సంజయ్ దత్ చాలా గంభీరమైన పాత్రలో కనిపించబోతున్నాడు. ఈ చిత్రంలో అమిత్ సాధ్, సమీరా రెడ్డి, నీతూ చంద్ర మరియు త్రిధా చౌదరి కీలక పాత్రల్లో నటించారు. చాలా కాలం తర్వాత సమీరా రెడ్డి ఈ సినిమాతో వెండితెరకు రీ-ఎంట్రీ ఇస్తుండటం విశేషం. అంతేకాకుండా, ఈ సినిమా వినికిడి లోపం ఉన్న వారి కోసం ‘ఇండియన్ సైన్ లాంగ్వేజ్’ సపోర్ట్‌తో విడుదల కాబోతున్నట్లు మేకర్స్ ప్రకటించారు. ఈ చిత్రం మే 15న గ్రాండ్‌గా విడుదల కాబోతుంది.

# తమన్ షేర్ చేసిన తారక్ లుక్ వైరల్.. ‘డ్రాగన్’ కోసమేనా ఈ మాస్ అవతార్?



టాలీవుడ్ యంగ్ టైగర్ ఎన్టీఆర్ అభిమానుల్లో ప్రస్తుతం ఒక ఫోటో భారీ చర్చకు దారితీసింది. ప్రముఖ సంగీత దర్శకుడు థమన్ తాజాగా తన సామాజిక మాధ్యమ ఖాతాలో పంచుకున్న తారక్ ఫోటో ఇప్పుడు నెట్టింట వైరల్‌గా మారింది. బ్లాక్ అండ్ వైట్‌లో కనిపించిన ఈ స్టైలిష్ చిత్రం అభిమానులను విపరీతంగా ఆకట్టుకుంటోంది. ఈ ఫోటోలో తారక్ మరింత సన్నగా, స్టైలిష్‌గా కనిపించడం ప్రత్యేక ఆకర్షణగా మారింది. తడి జుట్టు , ప్రత్యేకమైన గడ్డం , నోట్లో టూత్‌పిక్‌తో కనిపించిన తారక్ అవతార్ అభిమానుల్లో భారీ క్రేజ్ తీసుకొచ్చింది. ఇది మాస్ లుక్‌కు కొత్త నిర్వచనం, తారక్ స్టైల్ మరో స్థాయిలో ఉంది అంటూ అభిమానులు సోషల్ మీడియాలో ట్రెండ్ చేస్తున్నారు. అంతేకాకుండా ప్రస్తుతం దర్శకుడు ప్రశాంత్ నీల్ తెరకెక్కిస్తున్న భారీ యాక్షన్ చిత్రం ‘డ్రాగన్’లోని లుక్ ఇదేనంటూ ఫ్యాన్స్ మధ్య చర్చ మొదలైంది. అయితే ఈ ఫోటో నిజంగా ఆ సినిమా లుక్‌కే సంబంధించినదా? లేదా అనేది ఇంకా అధికారికంగా వెల్లడికాలేదు. అయినప్పటికీ అభిమానులు మాత్రం ఇదే తారక్ కొత్త అవతార్ అంటూ సోషల్ మీడియాలో సందడి చేస్తున్నారు. ఈ ఫోటోను పంచుకున్న తమన్‌కు అభిమానులు ప్రత్యేకంగా ధన్యవాదాలు చెబుతున్నారు. దీంతో మరోసారి తారక్-తమన్ బాండింగ్ టాలీవుడ్‌లో హాట్ టాపిక్‌గా మారింది. వీరిద్దరి కాంబినేషన్‌కు ఇండస్ట్రీలో ప్రత్యేక గుర్తింపు ఉంది. గతంలో బాద్ షా, రామయ్య వస్తావయ్యా, రభస, టెంపర్, అరవింద సమేత వంటి చిత్రాలకు తమన్ సంగీతం అందించారు. ముఖ్యంగా తారక్ మాస్ ఇమేజ్‌కు తగ్గట్టుగా సంగీతాన్ని అందించడంలో తమన్‌కు ప్రత్యేక గుర్తింపు ఉంది. ఈ చిత్రాల పాటలు, నేపథ్య సంగీతం ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. తమన్ కూడా పలు సందర్భాల్లో తారక్‌పై తన అభిమానాన్ని బహిరంగంగా వ్యక్తం చేశారు. తారక్‌ను “అన్న” అని సంబోధిస్తూ ఆయనపై ఉన్న గౌరవాన్ని వెల్లడించారు. నటుడిగానే కాకుండా వ్యక్తిగతంగా కూడా తారక్ ఎంతో గొప్ప మనసున్న వ్యక్తి అని పలుమార్లు పేర్కొన్నారు. ప్రత్యేకంగా అరవింద సమేత సినిమా సమయంలో జరిగిన సంఘటనను తమన్ తరచూ గుర్తుచేసుకుంటుంటారు. తండ్రి నందమూరి హరికృష్ణ మరణించిన తర్వాత కూడా షూటింగ్‌కు హాజరై తన వృత్తి పట్ల చూపిన నిబద్ధత తనను ఎంతో కదిలించిందని ఒక ఇంటర్వ్యూలో వెల్లడించారు.

# నా ఎక్స్ బాయ్ ఫ్రెండ్స్ అందరిని చచ్చేంతవరకు లవ్ చేస్తూనే ఉంటా



యాంకర్ విష్ణుప్రియ ఇటీవల ఇన్‌స్టాగ్రామ్ సబ్‌స్క్రిప్షన్ పెట్టి ఎక్స్ క్లూజివ్ కంటెంట్ అందిస్తా అంటూ తెగ హడావిడి చేసింది. దాంతో వార్తల్లో నిలిచింది. కాగా గతంలో విష్ణుప్రియ ఇచ్చిన ఇంటర్వ్యూలో తన వ్యక్తిగత, వృత్తి జీవితానికి సంబంధించిన పలు ఆసక్తికర విషయాలను పంచుకుంది. యాంకర్ విష్ణుప్రియ ఇటీవల ఇన్‌స్టాగ్రామ్ సబ్‌స్క్రిప్షన్ పెట్టి ఎక్స్ క్లూజివ్ కంటెంట్ అందిస్తా అంటూ తెగ హడావిడి చేసింది. దాంతో వార్తల్లో నిలిచింది. కాగా గతంలో విష్ణుప్రియ ఇచ్చిన ఇంటర్వ్యూలో తన వ్యక్తిగత, వృత్తి జీవితానికి సంబంధించిన పలు ఆసక్తికర విషయాలను అభిమానులతో పంచుకుంది. తన జీవితంలో సీక్రెట్స్ కు ప్రాధాన్యత ఇస్తానని, కుటుంబ బాధ్యతలను నిర్వర్తిస్తూనే ఆధ్యాత్మిక విషయాలపై దృష్టి సారిస్తానని తెలిపింది. మాజీ ప్రియులతో సంబంధాలపై విష్ణుప్రియ ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. బ్రేకప్ అయిన తర్వాత కూడా తన మాజీ బాయ్ ఫ్రెండ్స్ తో కాంటాక్ట్ లోనే ఉన్నానని, వారిని చనిపోయే వరకు ప్రేమిస్తూనే ఉంటానని తెలిపారు. ఒకరితో బంధం తెగిపోయినంత మాత్రాన ద్వేషించాల్సిన అవసరం లేదని విష్ణుప్రియ తెలిపింది. బిగ్ బాస్ షో గురించి అడిగినప్పుడు, తెలుగు బిగ్ బాస్‌కు వెళ్లడానికి తాను సిద్ధంగా లేనని, అయితే హిందీ బిగ్ బాస్ అయితే కోట్లు సంపాదించవచ్చు కాబట్టి వెళ్లవచ్చని సరదాగా తెలిపింది. కానీ ఆమె ఆతర్వాత బిగ్ బాస్ షోలో పాల్గొంది. మొదట్లో బిగ్ బాస్ ఇష్టం లేకపోయినప్పటికీ, ఇప్పుడు అది మానసికంగా సవాలు చేసే షో అని భావిస్తున్నట్లు పేర్కొన్నారు. తన మొట్టమొదటి ముద్దు 17 ఏళ్ల వయసులో కెమెరా ముందు జరిగిందని విష్ణుప్రియ తెలిపింది. సహనటులతో పనిచేస్తున్నప్పుడు ఎప్పుడూ అలాంటి భావనలు కలగలేదని తెలిపింది. క్రీడలతో తనకున్న బలమైన అనుబంధాన్ని విష్ణుప్రియ పంచుకున్నారు. చిన్నప్పటి నుంచి తాను క్రీడాకారిణిని అని, జాతీయ స్థాయి డిస్క్ త్రో క్రీడలకు ఎంపికైనా తల్లి అనుమతించలేదని తెలిపారు. జిల్లా స్థాయి, సౌత్ జోనల్ స్థాయిలో గోల్డ్ మెడలిస్ట్ అనితెలిపింది. క్రీడలు నేర్చుకోవడం వల్ల మెదడుకు కొత్త న్యూరాన్లు ఉత్పత్తి అవుతాయని, అది మెదడును యవ్వనంగా ఉంచుతుందని సైన్స్ పరంగా తెలిపింది. తన కెరీర్‌లో తాను చేసిన పనిపట్ల ఎప్పుడూ సంతృప్తి చెందలేదని, తన విజయం కేవలం అదృష్టం వల్లే అని భావిస్తానని విష్ణుప్రియ తెలిపింది. దర్శకుడు సుకుమార్ నుంచి పుష్ప పాట తర్వాత పొందిన ప్రశంసలు తనకెంతో ప్రత్యేకమని, ఆయన తన పనిని గమనిస్తున్నారని తెలిసి ఆశ్చర్యపోయానని అన్నారు. అఖిల్ అక్కినేని అంటే తనకు పిచ్చి అని, ఆయనతో కలిసి కనీసం ఒక స్పెషల్ సాంగ్ అయినా చేయాలని తన కోరికను వ్యక్తం చేశారు. శ్రీముఖి గురించి మాట్లాడుతూ, ఆమె పట్ల తనకెప్పుడూ ప్రేమనే ఉంటుందని, ఆమె అబ్బాయి అయి ఉంటే పెళ్లి చేసుకునేదాన్ని అని అన్నారు. పరిశ్రమలో పోటీని తాను నమ్మనని, ప్రతి వ్యక్తి ఒక ప్రత్యేకమైన పుష్పం లాంటివాడని, ఎవరితోనూ ఎవరినీ పోల్చలేమని చెప్పింది. నెగటివ్ కామెంట్స్ తనను బాధించవని, కానీ మార్ఫింగ్ వీడియోలు మాత్రం చాలా ఆందోళన కలిగించాయని విష్ణుప్రియ తెలిపింది.

# నా ఫేవరెట్ హీరో ఆయనే.. అందులో దాపరికాలు లేవ్..




నటుడు అజయ్ ఇటీవల ఒక ఇంటర్వ్యూలో తన సినీ ప్రస్థానం, అభిమాన నటులు, ప్రస్తుత పరిశ్రమ వాతావరణం, అలాగే తన భవిష్యత్ లక్ష్యాల గురించి వివరంగా మాట్లాడారు. ఈ సంభాషణలో అజయ్ తన వ్యక్తిగత, వృత్తిపరమైన దృక్కోణాలను వెల్లడించారు. తెలుగు సినీ పరిశ్రమలోకి కొత్త తరం దర్శకులు అడుగుపెట్టడంపై అజయ్ తన సంతోషాన్ని వ్యక్తం చేశారు. వివేక్ ఆత్రేయ, రితేష్ రానా, ఎస్. జైన్, స్వాని, సాయి మార్తాండ్, జగదీష్ వంటి సుమారు ఏడెనిమిది మంది కొత్త డైరెక్టర్లు ఉన్నారని, వారే పరిశ్రమ భవిష్యత్ అని పేర్కొన్నారు. ఈ యువ దర్శకులు తన చిన్నతనంలో తాను నటించిన సినిమాలు చూసి పెరిగినవారని, వారు ఇప్పుడు దర్శకులుగా మారడాన్ని చూస్తుంటే, తాను పరిశ్రమలో ఒక సీనియర్‌గా అనిపిస్తుందని సరదాగా పంచుకున్నారు. అజయ్ తన అభిమాన హీరో గురించి మాట్లాడుతూ, నందమూరి బాలకృష్ణ తన అత్యంత ఇష్టమైన నటుడు అని వెల్లడించారు. చిన్నతనంలో కృష్ణ , ఆ తరువాత చిరంజీవి తన అభిమాన నటులుగా ఉన్నప్పటికీ, తాను పరిశ్రమలోకి వచ్చాక బాలకృష్ణ గారు తన అభిమానాన్ని చూరగొన్నారని తెలిపారు.

# హ్యాబిటాట్ ఫిల్మ్ ఫెస్టివల్‌కు ఎంపికైన తెలుగు చిత్రం ’23’




ప్రముఖ టాలీవుడ్ దర్శకుడు రాజ్ రాచకొండ తెరకెక్కించిన సామాజిక చిత్రం 23 మరో అరుదైన గౌరవాన్ని సొంతం చేసుకుంది. న్యూఢిల్లీలోని ఇండియా హ్యాబిటాట్ సెంటర్‌లో జరగనున్న ప్రతిష్టాత్మక ‘హ్యాబిటాట్ ఫిల్మ్ ఫెస్టివల్ 2026’కు ఈ చిత్రం అధికారికంగా ఎంపికైంది. గతంలో ‘మల్లేశం’, ‘8 ఎవీ మెట్రో’ వంటి సామజిక చిత్రాలను రూపొందించిన రాజ్ రాచకొండ, ఈసారి వాస్తవ సంఘటనల ఆధారంగా ఒక బలమైన కథతో ప్రేక్షకులను పలకరించనున్నారు. ముఖ్యంగా 1991 చుండూరు ఊచకోత, 1993 చిలకలూరిపేట బస్సు దహనం మరియు 1997 జూబ్లీహిల్స్ బాంబు పేలుళ్లు వంటి యదార్థ సంఘటనల సమాహారంగా ఈ సినిమా రూపొందింది. సామాజిక అశాంతి, కుల వివక్ష మరియు న్యాయ వ్యవస్థలోని లోపాలను చర్చిస్తూనే, ఒక సున్నితమైన ప్రేమకథను ఇందులో చూపించారు. ఇప్పటికే ఈ చిత్రం ప్రతిష్టాత్మక ‘గద్దర్ స్పెషల్ జ్యూరీ అవార్డు’ను కైవసం చేసుకుని విమర్శకుల ప్రశంసలు అందుకుంది. ఈ చిత్రంలో తేజ, తన్మయి, పావెన్ రమేష్ మరియు ఝాన్సీ ప్రధాన పాత్రల్లో నటించారు. ఈ సినిమా స్క్రీనింగ్ మే 22, 2026న సాయంత్రం 4:00 గంటలకు న్యూఢిల్లీలోని స్టెయిన్ ఆడిటోరియంలో జరగనుంది. ఈ ప్రదర్శనకు ప్రవేశం ఉచితం అయినప్పటికీ, ఆసక్తి గల వారు ఇండియా హ్యాబిటాట్ సెంటర్ అధికారిక వెబ్‌సైట్ ద్వారా ముందస్తు రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సి ఉంటుందని చిత్రబృందం తెలిపింది.



# బాక్సాఫీస్ వద్ద ‘ధురంధర్ 2’ సునామీ.. 50 రోజుల్లో సృష్టించిన రికార్డులు ఇవే!

రణ్‌వీర్ సింగ్ ప్రధాన పాత్రలో, ఆదిత్య ధర్ దర్శకత్వంలో వచ్చిన ‘ధురంధర్ 2: ది రివెంజ్’ బాక్సాఫీస్ వద్ద ప్రభంజనం సృష్టించిన విషయం తెలిసిందే. తాజాగా ఈ చిత్రం విజయవంతంగా 50 రోజులు పూర్తి చేసుకుని భారతీయ సినిమా చరిత్రలో కళ్లు చెదిరే రికార్డులను నెలకొల్పింది. మార్చి 19న విడుదలైన ఈ స్పై థ్రిల్లర్, ఏడు వారాలు గడిచినా ఇంకా థియేటర్లలో బలంగా కొనసాగుతోంది. అయితే ఈ సినిమా ఇప్పటివరకు రూ.1791 కోట్ల వసూళ్లను సాధించడంతో పాటు పలు రికార్డులను నమోదు చేసింది. అయితే ఆ రికార్డులు ఏంటి అనేది చూసుకుంటే. బాహుబలి 2 రికార్డ్ బ్రేక్: ప్రపంచవ్యాప్తంగా అత్యధిక వసూళ్లు సాధించిన భారతీయ సినిమాల జాబితాలో ‘బాహుబలి 2స (రూ.1,788 కోట్లు) రికార్డును అధిగమించి, ‘దంగల్’ తర్వాత రెండవ స్థానాన్ని కైవసం చేసుకుంది. రూ. 1000 కోట్ల క్లబ్: భారతదేశంలో రూ.1,000 కోట్ల నెట్ కలెక్షన్ సాధించిన తొలి హిందీ సినిమాగా ధురంధర్ 2 చరిత్ర సృష్టించింది. అలాగే కేవలం 6 రోజుల్లోనే రూ.500 కోట్లు, మొదటి వారంలోనే రూ.1,000 కోట్ల వరల్డ్‌వైడ్ గ్రాస్‌ను అందుకున్న ఏకైక హిందీ చిత్రంగా రికార్డును నెలకొల్పింది. ఆదిత్య ధర్ అద్భుతమైన టేకింగ్, రణ్‌వీర్ సింగ్ పవర్‌ఫుల్ యాక్షన్, మరియు సంజయ్ దత్, అర్జున్ రాంపాల్ వంటి స్టార్ కాస్ట్ ఈ సినిమా విజయానికి ప్రధాన కారణంగా నిలిచాయి.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com